మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 26 | కర్నూలు | మంగళవారం 18 ఫిబ్రవరి 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## ఎన్నికల అడ్డాలో పీఎం కిసాన్ ఇన్‌స్టాల్‌మెంట్



పాట్నా:(శ్రీచక్ర) బీహార్ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 24న భాగల్‌పూర్‌లో పర్యటించనున్నారు. ఎయిర్‌పోర్ట్ గ్రౌండ్స్‌లో జరిగే బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. ప్రధాని వెంట బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పాల్గొంటారు. ఈ సభకు సుమారు 5 లక్షల మంది రైతులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా కిసాన్ సమ్మాన్ నిధి 19వ ఇన్‌స్టాల్‌మెంట్‌ను ప్రధాని విడుదల చేస్తారు. ప్రధాని పర్యటన వివరాలను బీజేపీ నేత షానవాజ్ హుస్సేన్ తెలియజేస్తూ, ప్రధాని సభలో భాగల్‌పూర్, ముంగెర్, బెగుసరాయ్ సహా 13 జిల్లాలకు చెందిన ప్రజలు, సీనియర్ ఎన్డీయే నేతలు పాల్గొంటారని చెప్పారు. త్వరలో జరుగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 200కు పైగా సీట్లను బీజేపీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పటిష్టమైన ఎన్డీయే కూటమి, డబుల్ ఇంజన్ ప్రభుత్వం, ప్రధాని మోదీ, నితీష్ కుమార్ నాయకత్వం తమకు అఖండ విజయం అందిస్తుందన్నారు. "ఢిల్లీ తరహాలోనే రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మేము గెలుస్తాం" అని చెప్పారు.కాగా, ఢిల్లీ ఎన్నికల ప్రభావం బీహార్ ఎన్నికలపై ఉండదని ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశమే లేదన్నారు. "బీజేపీని ప్రజలు ఇప్పుడే గుర్తించారు. వాళ్లెలా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు? మేము (ఆర్జేడీ) ఇక్కడ ఉండగా బీజేపీ ఎలా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది?" అని ప్రశ్నించారు. 243 నియోజవర్గాలున్న బీహార్ అసెంబ్లీకి ఈ ఏడాది అక్టోబర్, నవంబర్‌లలో ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలు 2020 అక్టోబర్-నవంబర్‌లో జరిగాయి.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు ఆహ్వానం

(శ్రీచక్ర) ఫిబ్రవరి 17 శ్రీశైలం..శ్రీశైల మహాక్షేత్రంలో ఫిబ్రవరి 19 నుండి మార్చి 1 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా సోమవారం రోజు (17.02.2025) ముఖ్యమంత్రివారి నివాసంలో ముఖ్యమంత్రివర్యులు నారాచంద్రబాబునాయుడు ని కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డారాజశేఖరరెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, అర్చకులు,వేదపండితుల ముఖ్య మంత్రి వారిని కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దేవస్థానం తరుపున ఆహ్వానించారు. ఈ



కార్యక్రమములో ముఖ్యమంత్రి వర్యులకు వేద ఆశీర్వచనంతో శేషవస్త్రాలు,ప్రసాదాలు, శ్రీస్వామి ఎఅమ్మవార్ల జ్ఞాపిక అందజేయడం జరిగింది.

## బీఏఎస్ఎల్పీ పరీక్షా తేదీల ఖరారు



హైదరాబాద్ :ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బ్యాచిలర్ ఆఫ్ ఆడియో అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పేథాలజీ (బీఏఎస్ఎల్పీ) పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.బీఏఎస్ఎల్పీ మొదటి, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్షలను వచ్చే నెల 1వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

## మహానంది బ్రహ్మోత్సవాలకు సీఎం కు అహ్వానం



(శ్రీచక్ర) నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 17-మహానందిలో జరగనున్న మహాశి వరాత్రి బ్రహ్మోత్స వాలకు రావాలని కోరుతూ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆహ్వాన పత్రికను అందించారు. అనంతరం ఆలయ వేదపండితులు. ప్రదాన అర్చకులు సీఎం ను ఆశీర్వచనం పలికారు. మహానందిలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల ఏర్పాట్లు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. క్షేత్ర విశేషాలు. మాస్టర్ ప్లాన్ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడుకు ఈవో. ఎమ్మెల్యే వివరించారు.

## మహాకుంభమేళాలో మంత్రి లోకేష్ దంపతుల పుణ్యస్నానాలు



అమరావతి, ఫిబ్రవరి 17:(శ్రీచక్ర) ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో కోట్లాది మంది భక్తులు పాల్గొన్నారు. త్రివేణి సంగమంలో కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రధాని మోదీ నుంచి వీఐపీలు, ప్రముఖులు, సామాన్య ప్రజలు ఇలా ఎంతో మంది పుణ్యస్నానాలు చేశారు. తాజాగా ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు కూడా మహాకుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సాంప్రదాయబద్ధంగా స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులు ఇచ్చారు లోకేష్ దంపతులు. ఆపై పితృదేవతలను స్మరించుకుంటూ బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు.పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు. కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, నదీ సంగమం వద్ద పవిత్ర పూజల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో లోకేష్ దంపతులు మమేకమయ్యారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు.. ఇది భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం. నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక. మానవత్వం, ఆధ్యాత్మికత మధ్య సంబంధాన్ని, లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుంది. పవిత్ర నదుల్లో ఆచరించే స్నానం, దానం, హృదయ పూర్వకమైన భక్తి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని కోట్లాదిమంది నమ్మకం. కుంభమేళాలో స్నానాలు, పూజాధికాల అనంతరం లోకేష్ దంపతులు కాశీ విశ్వేశ్వరుని ఆలయాన్ని సందర్శించేందుకు వారణాసి వెళ్లారు.కాగా.. జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఫిబ్రవరి 26న ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే మహాకుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివెళ్తున్నారు. కోట్లలో భక్తులు త్రివేణీ సంగమంలో స్నాణాలు ఆచరిస్తున్నారు. జనవరి 13శ్రీ మహాకుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి గత శుక్రవారం వరకు త్రివేణి సంగమంలో స్నానమాచరించిన భక్తుల వివరాలను యూపీ ప్రభుత్వం ప్రకటించింది. రికార్డు స్థాయిలో ఏకంగా 50 కోట్ల మంది భక్తులు స్నానమాచరించారని ఇది చరిత్రలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక తీర్థయాత్రగా యూపీ సర్కార్ పేర్కొంది.

## రీఓపెన్ అయిన ప్రజా దరఖాస్తులను తక్షణమే పరిష్కరించండి :జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



(శ్రీచక్ర) నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 17-ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నాణ్యతతో నిర్ణీత కాల వ్యవధిలోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. 67 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని వెంటనే క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులకు సరైన రీతిలో పరిష్కార మార్గాలు చూపాలని సంబంధిత ఆర్డీఓలు, సర్వే అధికారులు, జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులు రీఓపెన్ కాకుండా సంబంధిత అధికారులు ప్రజా సమస్యలను నిర్ణీత వ్యవధిలోపు పరిష్కరించి తప్పనిసరిగా అర్జీదారునికి పరిష్కార నివేదికను అందజేసి అర్థమయ్యే విధంగా వివరించాలన్నారు. జిల్లాలో ఇంకా 7,644 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని పెండింగ్లో ఉన్నాయని వీటన్నింటిని బియాండ్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ దరఖాస్తుల తో పాటు రెవెన్యూ సదస్సులు, రీసర్వేకు సంబంధించిన దరఖాస్తులు కూడ అధికంగా పెండింగ్ లో ఉన్నాయని వీటన్నింటిపై ప్రత్యేక దృష్టి సారించి నేపథ్యంలో నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలు, తాసిల్దార్లను ఆదేశించారు.ఇంకా ఈ కార్యక్రమంలో 187 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## బాలల సంరక్షణ కేంద్రాలను పటిష్టంగా నిర్వహించండి :జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




(శ్రీచక్ర) నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 17-జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం, 2015 ప్రకారం బాలల సంరక్షణ కేంద్రాలను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సంస్థలను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా పిల్లల సంరక్షణ కేంద్రాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం, 2015 సెక్షన్ 41ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సంస్థలను సూచించారు. తల్లిదండ్రులు ఉన్న పిల్లలు బాలల సంరక్షణ కేంద్రాల్లో ఉండడానికి వీలులేదని సంబంధిత పిల్లలు తల్లిదండ్రుల దగ్గరే ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆడపిల్లలు, మగ పిల్లలను ఒకే కేంద్రంలో ఉంచకుండా వేరువేరుగా విభజించాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు సరిపోయే విధంగా టాయిలెట్లు, వసతి సౌకర్యాలు ఉండాలన్నారు. గతంలో తాను స్టార్ సొసైటీ పిల్లల సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశానని మగ, ఆడపిల్లలు ఒకే చోట ఉండటంపై గమనించి షిఫ్ట్ చేయించడం, వందమంది పిల్లలకు రెండు టాయిలెట్లు ఉండడం తాను గమనించానని సంబంధిత ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. బర్త్ డే ఫంక్షన్ లు, వివాహ వేడుకల్లో మిగిలిపోయి న ఆహార పదార్థాలను పిల్లలకి ఇవ్వడంపై పూర్తిగా ఆక్షేపించాలన్నారు. పిల్లల సంరక్షణ కేంద్రాలకు చెప్పి వెళ్ళకుండా ఆకస్మికంగా వెళితే వాస్తవ విషయాలు బయటకు వస్తాయని కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు. పిల్లల సంరక్షణ కేంద్రాలకు భారత ప్రభుత్వం అత్య ధికంగా నిధులను కేటాయిస్తోందని ఆ మేరకు వసతుల కల్పనలో ఎలాంటి లేకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అవినీతి అంతం ఎప్పుడు

ప్రపంచంలోని అత్యంత అవినీతి దేశాల జాబితాను ప్రతి సంవత్సరం "ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ "విడుదల చేస్తుంది. ఈ సంస్థ అంతర్జాతీయంగా అవినీతికి వ్యతిరేకంగా పనిచేస్తోంది.అవినీతి సూచిక 2024(కరప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్ (అఖఎ))ను విడుదల చేసింది. ప్రభుత్వ రంగంలో అవినీతి ఎంతవరకు ఉందో సంబంధిత నిపుణులు, వ్యాపారవేత్తలు అంచనా వేస్తారు. దాని ఆధారంగా దేశాలకు స్కోరును ఇస్తారు. ఆ స్కోర్ ఆధారంగా ఈ సూచికను రూపొందిస్తారు. ప్రపంచవ్యాప్తంగా అవినీతి ఒక తీవ్రమైన, ప్రమాదకరమైన సమస్యగా కొనసాగుతున్నట్లు ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ పేర్కొంది. మొత్తం 180 దేశాలకు ర్యాంకులు కేటాయించిన ఈ సూచికలో.. 0 నుంచి 100 వరకు స్కోర్లు ఉంటాయి. ఆ స్కోరు ఆధారంగా ర్యాంకు కేటాయించబడుతుంది. ప్రభుత్వ రంగంలో చోటుచేసుకున్న అవినీతి ఆధారంగా సీపీఐ అవినీతి స్థాయిని సున్నా(అత్యంత అవినీతి) నుంచి 100(అస్సలు అవినీతి లేనిది) స్కోరు ఇచ్చింది.అయితే ఇందులో ఎక్కువ, తక్కువ అవినీతి జరిగే దేశాలు ఉన్నాయి. 2024 సంవత్సరానికి కరప్షన్ ప్రిస్పిటివ్ ఇండెక్స్ ప్రకారం.. డెన్మార్క్ ప్రపంచంలోనే అతి తక్కువ అవినీతి దేశంగా నిలిచింది. తరువాత ఫిన్లాండ్, సింగపూర్, న్యూజిలాండ్ దేశాలు ఉన్నాయి. ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ నివేదిక భారతదేశాన్ని 96వ స్థానంలో నిలిపింది. గత సంవత్సరం ర్యాంక్ కంటే మూడు స్థానాలు వెనుకబడి ఉంది.నిపుణులు, వ్యాపారవేత్తల ప్రకారం.. ప్రభుత్వ రంగ అవినీతి స్థాయిలను బట్టి ఈ సూచిక 180 దేశాలు, భూభాగాలను ర్యాంక్ చేస్తుంది. జీరో నుండి 100 వరకు స్కేల్ను ఉపయోగిస్తుంది. ఇక్కడ "జీరో" అనేది అత్యంత అవినీతి, "100" ఉంటే ఎలాంటి అవినీతి లేదని అర్థం. 2024 నివేదిక ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలో అవినీతి ప్రమాదకరమైన సమస్య అని హైలైట్ చేసింది. కానీ చాలా దేశాలలో మంచి కోసం మార్పు జరుగుతోంది.కరెప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్లో ఇండియా కేవలం 39 పాయింట్లు మాత్రమే సాధించింది. దీంతో అవినీతి అవగాహన సూచికలో భారత్ 93వ స్థానంలో నిలిచింది. ఇంతకు ముందుకూడా భారత్ ఇదే స్థానాల్లో ఉంది. 2022కి, 2023కి ఇండియాలో అవినీతిలో పెద్దగా ఏమీ మారలేదని నివేదిక చెబుతోంది. 2023లో భారతదేశం ర్యాంక్ 93గా ఉంది. భారతదేశ పొరుగు దేశాలలో, పాకిస్తాన్ (135), శ్రీలంక (121) వాటి తక్కువ ర్యాంకింగ్లతో ఇబ్బంది పడుతుండగా, బంగ్లాదేశ్ 149 వద్ద మరింత వెనుకబడి ఉంది. ఈ ర్యాంకింగ్లో చైనా 76వ స్థానంలో ఉంది. అమెరికా, ఫ్రాన్స్ వంటి అగ్రరాజ్యాల నుంచి రష్యా, వెనిజులా వంటి నిరంకుశ దేశాల వరకు అనేక దేశాలు దశాబ్దానికి పైగా అత్యంత దారుణమైన ర్యాంకింగ్ను ఎదుర్కొన్నాయి.అమెరికా 69 పాయింట్ల నుండి 65కి పడిపోయి, గతంలో 24వ స్థానంలో నుంచి 28వ స్థానానికి చేరుకుంది. ఇతర పాశ్చాత్య దేశాలలో ఫ్రాన్స్ నాలుగు పాయింట్లు దిగజారి 67కి చేరుకోగా, జర్మనీ మూడు పాయింట్లు దిగజారి 75కి, మూడు స్థానాలు దిగజారిన కెనడాతో సమానంగా ఉంది.అవినీతి అంటే లంచం ఇవ్వడమే కాదు. ఈ సూచికను రూపొందించేటప్పుడు చాలా విషయాలు అవినీతిలో భాగంగా పరిగణిస్తారు. సీపీఐ ఇండెక్స్ 2024 ప్రకారం భారతదేశం 38 స్కోరుతో 96 స్థానంలో నిలిచింది. గతేడాదితో పోలిస్తే భారత్ లో అవినీతి పెరిగినట్లు ఈ సూచి ప్రకారం తెలుస్తోంది. గతేడాది భారత్ 39 స్కోరుతో 93వ స్థానంలో నిలవగా.. ఈ సారి మూడు స్థానాలు దిగజారి 96కు చేరింది. భారతదేశం 2023లో 39, 2022లో 40 స్కోరును పొందింది. గత 10 సంవత్సరాల భారత గణాంకాలను పోలిస్తే దేశంలో అవినీతి పెరిగిపోయింది. 2014లో భారత్ 85వ స్థానంలో ఉండగా.. పదేళ్లలో భారత్ 11 స్థానాలు దిగజారి 96వ స్థానానికి చేరుకుంది.సీపీఐ ఇండెక్స్ 2023 నివేదికలో భారతదేశం 39 స్కోరుతో 93వ స్థానంలో నిలిచింది. ఓవరాల్గా చూసుకుంటే భారత్ స్థానంలో ఎలాంటి మార్పు లేదని నివేదిక తెలిపింది. 2022లో ఇండియా ఓవరాల్ స్కోర్ 40 కాగా, 85వ ర్యాంకులో ఉంది. పాకిస్థాన్ 29, శ్రీలంక 34 ర్యాంకులతో ఉన్నాయి. ప్రపంచబ్యాంక్, వరల్డ్ ఎకనమిక్ ఫోరం, ప్రైవేట్ రిస్క్, కన్సల్టింగ్ కంపెనీలు, థింక్ ట్యాంకులు సహా మరో 13 ఇతర వనరుల నుంచి డేటాను సేకరించి ట్రాన్స్పరెన్స్ ఇంటర్నేషనల్ ఈ నివేదికను విడుదల చేసింది.భారత పొరుగు దేశాలలో చైనా 43 పాయింట్లతో 76వ స్థానంలో నిలిచింది. పాకిస్థాన్ 2023లో 133వ స్థానంలో ఉండగా.. తాజా సూచికలో దాని ర్యాంకింగ్ 2 పాయింట్లు తగ్గి 135కి చేరుకుంది. పాకిస్థాన్ 2024లో కేవలం 27 పాయింట్లు మాత్రమే సాధించింది. గతేడాది పాకిస్థాన్ పాయింట్లు 29 మాత్రమే. శ్రీలంక ర్యాంకింగ్ 121వ స్థానంలో ఉండగా.. బంగ్లాదేశ్ లో కూడా అవినీతి పెరిగి 149వ స్థానానికి చేరుకుంది. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా పనిచేయడంలో అవినీతి ఒక ప్రధాన అడ్డంకిగా మారుతోందని ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ పేర్కొంది. రికార్డు స్థాయిలో గ్లోబల్ వార్మింగ్, ఆకస్మిక వాతావరణ మార్పులు, ప్రజాస్వామ్యంలో క్షీణత, ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పు నాయకత్వంలో క్షీణత ఉన్నాయి. ఈ పరిస్థితిలో ప్రపంచం వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లలేకపోతోంది. అవినీతి ఆ పోరాటాన్ని మరింత కష్టతరం చేస్తోంది.ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, ప్రభుత్వ కార్యాలయాల వ్యక్తిగత వినియోగం, ప్రభుత్వ రంగంలో పెరుగుతున్న అవినీతి, ప్రభుత్వ రంగంలో అవినీతిని ప్రోత్సహించే నిబంధనలను అమలు చేయడం, సివిల్ సర్వీస్లో బంధువుల నియామకం, అవినీతి కేసుల నమోదు, అలాగే సంబంధిత వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ఇలా ఎన్నో రకాల విషయాలను పరిగణలోకి తీసుకుని జాబితాను తయారు చేసి విడుదల చేస్తారు

# సైబర్ నేరాల నివారణకు నేను సైబర్ స్మార్ట్ అవగాహన కార్యక్రమం ప్రారంభించిన ఎపి పరిశ్రమలు ఉ వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**సైబర్ నేరాల నివారణకు, అవగాహనకు పోస్టర్స్ , వీడియోలు ఆవిష్కరణ**
**సైబర్ నేరాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**రేపటి నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థలు, పాఠశాలలు, కళాశాలలో, పట్టణాలు, గ్రామాలలో అవగాహన సదస్సులు**






కర్నూలు, ఫిబ్రవరి 17(శ్రీచక్ర): ఇటీవల సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల నివారణకు సోమవారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో కర్నూలు ఆర్ ఎస్ రోడ్డులోని స్థానిక కె వి ఆర్ కళాశాల లో విద్యార్థినిలకు' నేను సైబర్ స్మార్ట్ ' అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అవగాహనతోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉండగలమని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని ఎపి పరిశ్రమలు ఉ వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు సోమవారం తెలిపారు. వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన సైబర్ నేరాల లఘు చిత్రాలను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించి, సదస్సుకు హాజరైన విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఎపి పరిశ్రమలు ఉ వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సైబర్ నేరాల పోస్టర్లను, వీడియోలను ఆవిష్కరించారు.సైబర్ నేరాల అవగాహన పోస్టర్లను, వీడియోలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు చేర్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.సి ఈ సందర్భంగా ఎపి పరిశ్రమలు ఉ వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడకుండా ముఖ్యంగా మహిళలు, యువత జాగ్రత్తగా ఉండాలన్నారు. కస్టమ్స్ అధికారులమని, పోలీసు, బ్యాంకు అధికారులమని నిజంగా , స్వయంగా మాట్లాడినట్లు మోసాలకు పాల్పడతున్నారన్నారు. ఫేక్ కాల్స్ అయినప్పటికి అది నిజమని నమ్మి మోస పోతున్నారన్నారు. బ్యాంకు ఖాతాలను హ్యాక్ చేయడానికి సైబర్ నేరగాళ్ళు ప్రయత్నిస్తుంటారని, స్ట్రాంగ్ పాస్ వర్డ్స్ ఉంచుకోవాలన్నారు. ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, వంటి సోషల్ మిడియాలలో జాగ్రత్త గా ఉండాలన్నారు. నిజమైన ఫోటోలు, ఫేక్ ఫోటోలు గుర్తుపట్టలేనంతగా మార్ఫింగ్ చేసి మోసాలు చేస్తున్నారన్నారు. విద్యార్థినులు చదువు పై శ్రద్ధ వహించాలన్నారు. పోటీతత్వం ఎక్కువగా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండి, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రస్తుత సమాజంలో స్మార్ట్ ఫోన్లు ఎక్కువగా అవుతున్నాయి. టెక్నాలజీ పెరగడంతో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయన్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్ , కెవైసి మరియు ఓటిపి మోసాలు, పెట్టుబడి మోసాలు , కోరియర్ ఫ్రాడ్స్, ఆధార్ కార్డు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు బ్లాక్ అయిందని, లింకు వస్తుంది క్లిక్ చేయాలని, జాబ్ ఇస్తామని చెప్పి అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారన్నారు. 1) డిజిటల్ అరెస్టు, 2) కెవైసి - ఓటిపి ఫ్రాడ్స్, 3) జాబ్ ఫ్రాడ్స్ , 4) ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్స్ వంటి లఘు చిత్రాల ద్వారా జిల్లా వ్యాప్తంగా రేపటి నుండి విద్యా సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు, పట్టణాలు, గ్రామాలలో సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ నేరాల గురించి ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేస్తే తప్పక న్యాయం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్ లో బాధితులు వివరాలు నమోదు చేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు కెవి ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వి వి సుబ్రమణ్య కుమార్, క్లస్టర్ యూనివర్సిటి వైస్ చాన్సలర్ డి వి ఆర్ సాయి గోపాల్ , క్లస్టర్ యూనివర్సిటి రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు, కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు పట్టణ పోలీసు అధికారులు మరియు సైబర్ ల్యాబ్ సిబ్బంది , కెవిఆర్ కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారాన్ని సీరియస్ గా తీసుకోవాలి

**సమస్యలను సక్రమంగా పరిష్కరించారా లేదా అని ఆడిట్ చేయాలి**
**రీ ఓపెన్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యమైన పరిష్కారం చూపాలి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**






కర్నూలు, ఫిబ్రవరి, 17 (శ్రీచక్ర): ప్రజా సమస్యల పరిష్కారాన్ని సీరియస్ గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి సోమవారం నాడు నిర్వహించే పీజీఆర్ఎస్, సీఎంవో, మంత్రులు,ప్రజా ప్రతినిధులు, ప్రజా వేదిక, ఆన్ లైన్ తదితర సోర్స్ ల నుండి అర్జీలు వస్తున్నాయని, వీటిని నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అలాగే వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపుతున్నారా లేదా అని ప్రతి ఫిర్యాదును ఆయా శాఖల అధికారులు ఆడిటింగ్ కూడా చేయాలన్నారు. ఆడిట్ లో నాణ్యమైన పరిష్కారం చూపలేదని గుర్తిస్తే, వారికి మెమో లు జారీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అలాగే రీ ఓపెన్ ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..లాగిన్ లో వచ్చిన దరఖాస్తులను వెంటనే చూసి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సీఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీలు 65 పెండింగ్ లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..అత్యధికంగా సబ్ కలెక్టర్ ఆదోని కి సంబంధించి 20, పత్తికొండ ఆర్డీఓకు సంబంధించి 16, కర్నూలు ఆర్డీఓకు సంబంధించి 14, సర్వే కు సంబంధించి 2 పెండింగ్ లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.. మిగిలిన శాఖలకు సంబంధించి ఒక్కొక్కటి పెండింగ్ ఉన్నాయని, వాటిని కూడా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు, రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న వాటిని త్వరితగతిన, నాణ్యతతో పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు..రీ సర్వే గ్రామ సభల దరఖాస్తులకు సంబంధించి 415 రీ ఓపెన్ ఫిర్యాదులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి కి నిర్దేశిత సమయం లేదని జాప్యం చేయకూడదని, జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని జేసీ తహసీల్దార్లు ను ఆదేశించారు..ప్రతి ఫిర్యాదును ఆడిట్ చేయాలని, ప్రతి పిటిషనర్ కు ఫోన్ చేసి ఫీల్డ్ కు వచ్చారా, నోటీసులు ఇచ్చారా అని కనుక్కోవాలన్నారు.. సరిగా పరిష్కరించక పోతే మెమో లు జారీ చేయాలని సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు.ఇలాంటి ఫిర్యాదులకు సంబంధించి కర్నూలు ఆర్డీవో 144, పత్తికొండ ఆర్డీవో 93, ఆదోని సబ్ కలెక్టర్ 19 మెమోలు జారీ చేయవలసి ఉందని, వెంటనే మెమోలు జారీ చేయాలని జేసీ ఆదేశించారు. రైతు సేవా కేంద్రాల్లో రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, కేంద్ర ప్రభుత్వ నిధులు రావాలంటే ఈ రిజిస్ట్రేషన్ తప్పని సరి అని, తహసీల్దార్లు ఈ ప్రక్రియ వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని జేసీ ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బికె.వెంకటేశ్వర్లు, కొండయ్య, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధులతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాం

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్**






కర్నూలు, ఫిబ్రవరి 17 (శ్రీచక్ర): సిఎస్ఆర్ నిధులతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాం అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్ తెలిపారు. సోమవారం స్థానిక బుధవారపేట, ఇందిరాగాంధీ నగర్ లో కోకో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధులతో పునరుద్ధరించిన అంగన్వాడి కేంద్రాలను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధులతో జిల్లలోపలు రకాల అభివృద్ధి పనులు చేయించడం జరిగిందని తెలిపారు ..పలు మల్టీ నేషనల్ కంపెనీలతో సమావేశమై సందర్భాలలో కర్నూలు జిల్లాలో కూడా సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులను చేపట్టాలని కోరామన్నారు..అందులో భాగంగానే కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధుల కింద 50 లక్షల రూపాయలతో పలు రకాల అభివృద్ధి పనులు చేశారన్నారు.. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అదనంగా 2 మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు, అంగన్వాడి కేంద్రాల అప్గ్రేడేషన్ పనులు చేయడం జరిగిందని మంత్రి కో కో కోలా కంపెనీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు... రాయలసీమ ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడ ఎక్కువ శాతం పరిశ్రమలు వచ్చేందుకు ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.. ఇప్పటికే 8 నెలల్లో దాదాపు 6 లక్షల కోట్ల పైన పెట్టుబడులకు కమిట్మెంట్ అవ్వడం జరిగిందన్నారు.. దాదాపు 5 సంవత్సరాల్లో చేయాల్సిన పనులు కేవలం 8 నెలల్లోనే చేశామని, దీనికి ముఖ్య కారణం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు గారు అన్నారు...సూపర్ 6 లో ఇచ్చిన హామీలన్నటిని అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గారు చర్యలు తీసుకుంటున్నారన్నారు.. రానున్న రోజుల్లో మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు..జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధుల కింద 50 లక్షల రూపాయలతో ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని సదరం క్యాంప్, ఓపి విభాగం వద్ద 2 మినరల్ వాటర్ ప్లాంట్లు, 2 చెత్త సేకరణ ఎలెక్ట్రిక్ వాహనాలను, అంగన్వాడి భవనాల పునరుద్ధరణ వంటి పలు రకాల అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు... జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మంత్రి కృషి చేస్తున్నారని, రానున్న రోజుల్లో జిల్లాలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు..తొలుత మంత్రి, కలెక్టర్ బుధవారపేట లోని పునరుద్ధరించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించి కాసేపు చిన్నారులతో ముచ్చటించారు.. అనంతరం కో కో కోలా కంపెనీ ఆధ్వర్యంలో సేల్స్ అండ్ మార్కెటింగ్, డిజిటల్ లిటరసీ అంశాల్లో శిక్షణ ఇచ్చినవిద్యార్థులకు, మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో కర్నూల్ ఆర్టీవో సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కోకో కోలా కంపెనీ మేనేజర్ ముకుంద్ త్రివేది, తదితరులు పాల్గొన్నారు.

# డీఈవో శామ్యూల్ పాల్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి పత్రం,



ఎమ్మిగనూరు,ఫిబ్రవరి, 17 (శ్రీ చక్ర):- కర్నూలు జిల్లాలో కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాలలో వెళ్లకుండా డిప్టేషన్లో పేరుతో డీఈఓ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్న డీఈవో శామ్యూల్ పాల్ పై విచారణ చేసి ఆయనపై తగు చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి రాజేష్ సోమవారం ప్రజావేదికలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వలసలకు నిలయం కర్నూలు జిల్లా ప్రాంతమని తెలిపారు.ఇలాంటి ప్రాంతంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సోషల్,ఇంగ్లీష్,హిందీ వంటి సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులు, ఎంఈఓ లు డిప్టేషన్ పేరుతో డీఈఓ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు.వారికి డీఈవో శామ్యూల్ పాల్ అండగా ఉంటున్నారని సర్వత్ర విమర్శలువెల్లువెత్తుతున్నాయి.ఆపాఠశాలలో ఆయా సబ్జెక్టులకు ఎవరిని పెట్టకుండా విద్యార్థుల భవిష్యత్ ను జిల్లా విద్యాఅధికారే నాశనం చేస్తున్నారు అని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులు సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలను విలీనం చేస్తున్న తరుణంలో ఇప్పుడు ఇలాగా పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులను డీఈఓ కార్యాలయంకు అవసరం పేరుతో ఇలా చేస్తున్నారు దీని వలన విద్యార్థుల చాలా నష్టపోతారు అని తెలిపారు. డీఈఓ విద్యార్థి సంఘాలు విద్యార్థి సమస్యలు ఏ ఫిర్యాదు చేసిన విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారు అని అన్నారు. కానీ ఎటువంటి సమస్యను కూడా పరిష్కరించడం లేదు అన్నారు.ఉపాధ్యాయులను అక్రమ బదిలీల్లో డబ్బులు తీసుకొని వారికి కావలసిన చోటే బదిలీ చేస్తున్నారని తెలిపారు.ఇలాంటి డీఈఓ పై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల ఆందోళనలు ఉధృతంగా చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో నాయకులు అంజి, మస్తాన్ ,వీరేష్, రాజు అభి ,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, ఫిబ్రవరి, 17 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ ను కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు, పోలీసు సిబ్బందికి సూచించారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తగిన సూచనలు, సలహాలు చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. నేను సైబర్ స్మార్ట్ అనే అవగాహన కార్యక్రమంతో ప్రజలకు , విద్యార్ధులకు అవగాహన కల్పించి సైబర్ నేరాల బారిన పడకుండా చేయాలని ఆదేశించారు. వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను డిస్పోజబుల్ చేయాలన్నారు. యు ఐ కేసులు తగ్గించాలన్నారు. రాత్రి గస్తీ బాగా పెంచాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల పై ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. పోలీసు స్టేషన్ ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ సిఐ మధుసూదన్ గౌడ్, ఎస్సైలు షమీర్ భాషా, చంద్రశేఖర్, గోపినాథ్ , పోలీసుసిబ్బంది ఉన్నారు.

## సహకార సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యం.. జిల్లా అధికారి వెల్లడి





సంగం. ఫిబ్రవరి 17 ( శ్రీ చక్ర).జిల్లాలోని సహకార సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని జిల్లా డిసిఓ గుర్రప్ప తెలిపారు. సోమవారం సంఘం మండలంలోని వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసంగం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా సహకార సంఘం అధికారి గుర్రప్ప తెలిపారు.జిల్లాలో ఈ ఏడాది అత్యధికంగా 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రాబోతుంది:డి సి ఓ గుర్రప్ప, తెలియపరిచారు.జిల్లాలో ఎప్పుడూ లేనంతగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వలన రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు.రైతులు తక్కువ ధరకు అమ్ముకోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.రైతులు దళారుల చేతిలో మోసపోకుండా తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేందుకు రైతులకు అవసరమైన అందుబాటులో సహకార సంఘాలు ఉన్నాయని ఆయన తెలిపారు. రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సంగం సహకార సంఘం బలోపేతానికి ప్రత్యేక దృష్టి సాగించారని ఆయన తెలిపారు. అదేవిధంగా సంగం లో వరల్డ్ స్టోరేజ్ గ్రీన్ పార్క్ ఏర్పాటుకు స్థల సేకరణ కోసం పరిశీలిస్తున్నాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా బ్యాలెట్ నమోనాతో ప్రచారం...!


కాజులూరు, ఫిబ్రవరి 17(శ్రీచక్ర)ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా మండల కేంద్రమైన కాజులూరులో బ్యాలెట్ నమోనాతో కూటమికి చెందిన పలువురు నేతలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాజులూరు గ్రామంలో గల వినాయక హై స్కూల్ కరస్పాండెంట్ తోపాటు సిబ్బందిని కలిసి బ్యాలెట్ నమోనా అందజేశారు .అనంతరం తమ అమూల్యమైన ఓటు కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కూటమి శ్రేణులు ఈసందర్భంగా కోరారు. అలాగే గ్రామంలో పలుచోట్ల గ్రాడ్యుయేట్లను కలిసి ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా వీరు ఓట్లు వేయాలని కోరారు.



# ఎల్ఎల్సీ నీటి వాటా మనకు పుష్కలంగా వస్తుంది

**మార్చి ఆఖరి వరకు పంట సాగు చేసుకోవచ్చు,**
**పట్టణంలో శివారూ ప్రాంతాల్లో ఉచితంగా ఫిల్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తాం,**
**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వెల్లడి,**





ఎమ్మిగనూరు,ఫిబ్రవరి,17 (శ్రీ చక్ర):– కర్నూలు జిల్లాలోని వేసవిలో రైతాంగానికి, ఇటు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా మనకు రావాల్సిన ఎల్ఎల్సీ నీటి వాటా పుష్పలంగా వస్తుందని దీని ద్వారా వేసవిలో ఎలాంటి నీటి సమస్య ఉండదని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఎల్ ఎల్సీ, జీఆర్పీ జిడిపి, ఎంపీడీవో, ఈఓఆర్డీ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్లో ఎల్ఎల్సీ ద్వారా వచ్చే నీరు ప్రస్తుతం 520 క్యూసెక్కులు వస్తున్నాయని 600 క్యూసెక్కులు ఫ్లోటింగ్ వస్తే దాదాపు 13 రోజులపాటు 7 టీఎంసీల నీళ్లు వచ్చే విధంగా కార్యచరణ చేస్తున్నామన్నారు. రైతాంగాన్ని ఆయకట్టు, నాన్-ఆయకట్టు రైతులకు పుష్కలంగా ఎల్ఎల్సీ ద్వారా వచ్చే నీరు మార్చి 31వ తేదీ వరకు పంటలు సాగు చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. రబీలో 7500 ఎకరాలకు ఎల్ఎల్సీ ద్వారా నీటిని తెప్పించడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఈ నీటిని వాడుకోవాలని సూచించారు. అలాగే పట్టణానికి గుడికల్ చెరువు ద్వారా, నియోజకవర్గం మూడు మండలాల్లో వివిధ గ్రామాల్లో తాగడానికి ఇబ్బందులు ఉండవని తెలిపారు. నియోజకవర్గంలో దాదాపు 8 గ్రామాల్లో తాగునీటి ఇబ్బంది దృష్టిలో ఉంచుకొని ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తామన్నారు. పట్టణంలోని శివారు ప్రాంతాల్లో ఫిల్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రజలు ఉచితంగా నీరు అందిస్తామని తెలిపారు. వేసవిలో ఎలాంటి తాగు, సాగు నీటి సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో పరిశుభ్రత కాకుండా తడి పొడి చెత్తను సేకరించి సంపదను సృష్టించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం 9 నెలలోనే రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వసతిని కల్పించడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ వేసవిలో ఎలాంటి నీటి సమస్య ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోకు మరోనాలుగు కొత్త బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి,






ఎమ్మిగనూరు ఫిబ్రవరి 17 (శ్రీ చక్ర):– ఎమ్మిగనూర్ ఎమ్మెల్యే బి. వి. జయ నాగేశ్వర్ రెడ్డి ఏపీఎస్ఆర్టీసీ డిపోలో నాలుగు క్రొత్త ఎక్స్ప్రెస్ బస్సులను జండా ఊపి ప్రారంభోత్సవం చేశారు. ఈ బస్సులను బళ్ళారి సర్వీసులుగా వాడుకుంటామని తెలిపారు. ఈ బస్సులే కాకుండా ఇంకా 15 పల్లె వెలుగు బస్సులను ప్రభుత్వం నుండి ఎమ్మిగనూర్ ఆర్టీసీ డిపోకు తెప్పించి పల్లె,పల్లెకు పల్లె వెలుగు బస్సులను ప్రారంభిస్తామని తెలిపారు.ఇదివరకు వైకాపా ప్రభుత్వం బస్సులు కాదు కదా బస్సుల టైర్లు కూడా తెప్పించలేకపోయాయని తన హయాంలో ఇది నాలుగో విడతగా బస్సులను తెప్పించామని ఏపీఎస్ఆర్టీసీ ఎమ్మిగనూరు డిపోకు మొత్తం ఇప్పటివరకు 12 బస్సులను ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోకు తెప్పించానని తెలిపారు. అందులో నాలుగు శ్రీశైలం సర్వీసులకు, నాలుగు బెంగళూరు సర్వీసులకు, నాలుగు బళ్ళారి సర్వీసులకు వాడుకుంటున్నామని ఒకటి సూపర్ లగ్జరీ సర్వీసును హైదరాబాద్ కు వాడుతున్నామని తెలిపారు. ఇది ఏ కాకుండా హెయిర్ విత్ బస్సులుగా రెండు పల్లె వెలుగు సర్వీస్ బస్సులను గూడూరు,కర్నూలుగా రెండు ఎక్స్ప్రెస్ సర్వీసులను సింగల్ స్టాప్ కర్నూల్ గా ఆరు సూపర్ లగ్జరీ బస్సులలో రెండు తిరుపతి రెండు బెంగళూరు రెండు నెల్లూరు సర్వీసులుగా వాడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ సి.మద్దిలేటి నాయుడు, ఇంచార్జ్ సీఐ ఎల్లప్ప, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ టిడిపి కౌన్సిలర్లు,ఇన్చార్జిలు గోనెగండ్ల మండల నాయకులు నందవరం మండల నాయకులు ఎమ్మిగనూరు మండల నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో దోమల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి..

**పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు...**
**డీసిల్టేషన్, దోమ మందు స్ప్రే చేయించాలి..**
**మార్చి 1 నుండి జిల్లా అంతట ప్లాస్టిక్ నిషేధం అమలు...**
**ఏప్రిల్ ఒకటి నాటికి గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల పైన చెత్త కనిపించకూడదు...**
**పట్టణ ప్రాంతాల్లో కూడా వర్మీ కంపోస్ట్ తయారు చేయించాలి.....**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**








భీమవరం: ఫిబ్రవరి 17, శ్రీ చక్రజిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో దోమల నిర్మూలనకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రాజమండ్రి ఆర్ డి యం ఎ, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా అధికారులు, పంచాయతీ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా దోమల నివారణ, పారిశుద్ధ్యం నిర్వహణ, వర్మీ కంపోస్ట్ తయారీ, ప్లాస్టిక్ నిషేధం తదితర అంశాలపై సమీక్షించారు. రాజమండ్రి నుండి జూమ్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆర్.డి సి హెచ్.నాగ నరసింహం జిల్లాలో దోమల నిర్మూలనకు చేపట్టవలసిన చర్యలపై మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రోజు, రోజుకు పెరిగిపోతున్న దోమలను నిర్మూలించేందుకు మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. తొలుత డ్రైనేజ్ లు, కల్వర్టుల క్రింద మట్టి తొలగింపు, ఖాళీ ప్రదేశాల్లో చెత్త తొలగింపు పనులు చేపట్టి దోమల నివారణ మందును కల్వర్టుల అడుగుభాగంతో సహా అన్ని ప్రాంతాల్లో స్ప్రే చేయించాలన్నారు. అలాగే ఆయిల్ బాల్స్ ని కూడా విరివిగా చల్లించాలన్నారు. ఖాళీ స్థలాలు కలిగిన యజమానులు స్వచ్ఛందంగా చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాడేపల్లిగూడెం ప్రాంతంలో సెప్టిక్ ట్యాంక్ పైపులు నేరుగా తాగునీటి కాలువల్లో పెట్టారన్న ఫిర్యాదులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సరైన చర్య కాదని, సంబంధిత గృహ యజమానులు స్వచ్ఛందంగా తొలగించి ప్రజా ఆరోగ్యానికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఇకనుండి మున్సిపల్ ప్రాంతాల్లో కూడా వర్మీ కంపోస్ట్ ను తయారు చేయాలని సూచించారు. జిల్లాలో సుమారు ఒక లక్ష ఎకరాలకు పైగా ఆక్వా కల్చర్ సాగు చేస్తున్నారని, వర్మీ కంపోస్ట్ ను వారు కొనుగోలు చేస్తారని తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో 200 చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పునర్ వినియోగంలోనికి తీసుకురావడం జరిగిందని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సేకరించడంతోపాటు, వర్మీ కంపోస్ట్ ను తయారు చేయాలన్నారు. తొలుత భీమవరం పట్టణ నందు ఫిబ్రవరి 1 నుండి ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన ప్లాస్టిక్ నిషేధాన్ని, మార్చి ఒకటి నుండి జిల్లా అంతట అమలుకు మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ప్లాస్టిక్ స్థానంలో ప్రత్యామ్నాయ బయో ఉత్పత్తులను అందుబాటులో ఉంచాలని సూచించారు. 120 మైక్రాన్స్ లోపు మందం కలిగిన క్యారీ బ్యాగులు మినహా, బిర్యానీ ప్యాకింగ్ ఉపయోగించే కవర్లు, టీ గ్లాసులు, టిఫిన్ ప్లేట్లులో వేసే ప్లాస్టిక్ పేపర్లు, తదితర అన్నింటిని కట్టడి చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు గుడ్డ సంచిని, లేదా జ్యూట్ బ్యాగులను వెంట తీసుకొని వెళ్లడం అలవాటు చేసుకోవాలన్నారు.

## శాఖా పరమైన సమస్యలు పరిష్కారానికి. అన్ని చర్యలు తీసుకుంటాం.- జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి,









భీమవరం ఫిబ్రవరి 17(శ్రీ చక్ర )వివిధ రకాల సమస్యలతో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయమునకు సోమవారం వచ్చిన ప్రజల నుండి వినతులను జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , స్వయంగా స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.×సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి తగిన పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు.


## గొల్లపాలెంలో విస్తృతంగా వాహనాల తనకి...!





కాజులూరు, ఫిబ్రవరి 17(శ్రీచక్ర)గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పలుచోట్ల విస్తృతంగా ద్విచక్ర వాహనాల తనిఖీ గొల్లపాలెం ఎస్సై ఎం.మోహన్ కుమార్ తన సిబ్బందితో చేపట్టారు. ఈ మేరకు సోమవారం కాజులూరు మండలం గొల్లపాలెంలో శెలపాక సెంటర్ నందు కాకినాడ జిల్లా ఎస్పి జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు జిల్లాలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లను అరికట్టే క్రమంలో గొల్లపాలెం పోలీసు లు నిరంతర వాహన తనికీలు చేపట్టారు . ఇందులో భాగంగా పలు ప్రదేశాలలోఈతనికీలు నిర్వహిస్తూ నెంబర్ లేని వాహనాలను, రికార్డులు లేని వాహనాలపై ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మోహన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలని సూచించారు.


## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి దిడ్లకు మద్దతుగా కౌలు రైతు సంఘం నేతలు





కాజులూరు, ఫిబ్రవరి 17(శ్రీచక్ర)పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి దిడ్ల వీరరాఘవకు మద్దతుగా పలువురు కౌలు రైతు సంఘం నేతలు ఓటర్లను ఓటు వేయాలని అభ్యర్థించారు.శాసనమండలిలో రాష్ట్ర ప్రజల సమస్యలపై నిలదీసే ఏకైక పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకే ఓటు వేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం నాయకులు గ్రాడ్యుయేట ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 27వ తేదీన జరుగుతున్న కారణంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దిడ్ల వీర రాఘవులుకి ఓటు వేయాలని కాజులూరు మండలంలో గత వారం రోజుల నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల క్యాంపెయిన్ చేస్తున్నామని ఇప్పటికీ పది పంచాయతీల్లో ఎన్నికల క్యాంపెయిన్ నిర్వహించామని ప్రతి గ్రాడ్యుయేట్ మాట్లాడుతూ సమస్యలపై నిలదీసే పిడిఎఫ్ అభ్యర్థులకే ఓటు వేస్తామని అంటున్నారని అన్నారు.ఇళ్ళ వెంకటేశ్వరరావు ఇప్పటికీ ఎమ్మెల్సీ గా ఉన్నారని ఆయన స్థానంలో వీరరాఘవులుకి ఓటు వేయాలని కోరారు .శాసనమండలిలో ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికులు వ్యవసాయ కూలీలు రైతాంగ సమస్యలు స్కీము వర్కర్ల సమస్యలు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే శాసనమండలిలో అడుగుతున్నారని అందుచేత ఈ వర్గాల ప్రజలు సమస్యలు తీరాలంటే పిడిఎఫ్ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న వీర రాఘవులు కి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు బుడితి ప్రభాకర్ రావు, నామాచందర్రావు ,పోతుల మహాలక్ష్మి రావు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చిలో జనసేన వర్సెస్ వైసీపీ




విజయవాడ, ఫిబ్రవరి 17,(శ్రీచక్ర) మార్చి సమీపిస్తోంది.. మరో 10 రోజుల వ్యవధి మాత్రమే ఉంది. మార్చి 12న వైసీపీ ఆవిర్భావ దినోత్సవం జరగనుంది. అదే సమయంలో జనసేన ప్లీనరీ సైతం జరగనుంది. దీంతో అంతటా పొలిటికల్ హీట్ ఉంటుంది ఈ నెలలో. ఇప్పుడిప్పుడే వేసవి ప్రారంభమైంది. రాజకీయ వేడి కూడా ఉంది. ఇటువంటి తరుణంలో రెండు పార్టీలకు సంబంధించి కీలక కార్యక్రమాలు మార్చిలోనే ఉండడం విశేషం. దీంతో పోటా పూర్తిగా ప్రకటనలు ఉండనున్నాయి. అదే సమయంలో రాజకీయ విమర్శలు, వ్యూహాలు సైతం కొనసాగనున్నాయి. దీంతో మార్చిలో పొలిటికల్ హైట్ అండ్ సన్ వాతావరణం క్రియేట్ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అధికార, విపక్షాలకు సంబంధించి ఒకే రోజు కార్యక్రమాల నిర్వహణ ఉండడంతో తప్పకుండా రాజకీయ అంశాలు, సంచలనాలు ఉండనున్నాయి.జనసేన ప్లీనరీని మార్చి 12 నుంచి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. పిఠాపురంలో ప్లీనరీ నిర్వహిస్తుండడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నారు. లక్షలాదిమంది తరలి వస్తారని అంచనా వేస్తున్నారు. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జనసేనకు ఈ ఎన్నికల్లో మంచి విజయం దక్కింది. కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉంది జనసేన. అందుకే ఈ ప్లీనరీ జనసేనకు ప్రత్యేకం. ఇదే వేదికగా జనసేన సంచలన నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అటు రాజకీయంగా కొన్ని రకాల నిర్ణయాలు ప్రకటించే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.అయితే ఇదివరకు ఎన్నడూ లేని గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది వైయస్సార్ కాంగ్రెస్పార్టీ. 2012 మార్చి 12న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. పుష్కర కాలం దాటి 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటుంది ఆ పార్టీ. అయితే తొలి ఆరేళ్లు బలమైన ప్రతిపక్షంగా ఉంది వైయస్సార్ కాంగ్రెస్. గత ఐదు సంవత్సరాలుగా అధికారపక్షంగా ఉండేది. అయితే ఈ ఎన్నికల్లో ఘోర పరాజయంతో ఆ పార్టీ పరిస్థితి మారింది. ఇప్పటివరకు ఒక లెక్క.. మొన్నటి ఎన్నికల తర్వాత మరో లెక్క అన్నట్టు ఉంది ఆ పార్టీ పరిస్థితి. చావో రేవో తేల్చుకోవాల్సిన సమయం ఇది. అందుకే అధినేత జగన్మోహన్ రెడ్డి దూకుడుగా అడుగులు వేస్తున్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవం నాడు ఆయన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి.ఉగాది నుంచి ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అదే సమయంలో పార్టీకి చెందిన కీలక నేతలు రాజీనామాలు ప్రకటిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లతో పాటు తటస్థ నేతలు వైసిపి వైపు వస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడు కీలక నిర్ణయాలు వెల్లడిస్తారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇంకోవైపు కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన సైతం.. ప్లీనరీ వేదికగా సంచలన ప్రకటనలు చేసే పరిస్థితి ఉంది. దీంతో సర్వత్రా దీనిపై ఉత్కంఠ కొనసాగుతోంది. మార్చిలో పొలిటికల్ హీట్ కొనసాగే పరిస్థితి ఉంది. చూడాలి మరి ఎలాంటి పరిణామాలు జరగబోతాయో!

# ఆచితూచి వ్యవహరిస్తున్న కాపులు

కాకినాడ, ఫిబ్రవరి 17(శ్రీచక్ర) , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పుడిప్పుడే పదవిలో కుదురుకుంటున్నారు. ఆయన డిప్యూటీ ముఖ్యమంత్రి బాధ్యతలను చేపట్టి ఎనిమిది నెలలు మాత్రమే అవుతుంది. గత కొన్ని నెలల నుంచి ఆయన తనకు అప్పగించిన గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖల పై ఎక్కువ ఫోకస్ పెట్టారు. ఈ శాఖను ప్రక్షాళన చేయడం మొదలు పెట్టారు. ఉన్నతాధికారుల నుంచి కిందిస్థాయి వరకూ భారీ మార్పులు చేసి, బదిలీలు చేసి కొంత మంచి అధికారులను నియమించారు. ఈ శాఖ ద్వారా ప్రజలకు మరింత, మెరుగైన సేవలు చేయాలన్న లక్ష్యంతో పవన్ కల్యాణ్ ఏరి కోరి గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖను అడిగి తీసుకున్నారు. ప్రజలకు ఏదో చేయాలన్న తపన ఆయన ప్రతి అడుగులో కనిపిస్తుంది. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖకు న్యాయం చేయాలన్న తపనతో ముందుకు వెళుతున్నారు. ఆయన మరేదీపెద్దగా పట్టించుకోవడం లేదు. కేవలం లడ్డూ వివాదంపై తలదూర్చడం మినహా మిగిలిన రాష్ట్ర రాజకీయాల్లో ఆయన పెద్దగా జోక్యం చేసుకోవడం లేదు. అలాగే నిధుల కోసం ఢిల్లీకి పరుగులు తీయడం, కేంద్ర మంత్రులను కలవడం వంటి వాటికి దూరంగా ఉన్నారు. హంగూ ఆర్భాటాలను ప్రదర్శించడం లేదు. కేవలం తన కార్యాలయం, పార్టీ ఆఫీసు అంత వరకే పవన్ కళ్యాణ్ పరిమితమయ్యారు. ఆ ఒక్కటీ తప్ప మరే ఆలోచనను ఆయన చేయడం లేదు. ఆయన లక్ష్యం ఒక్కటే. తాను తీసుకున్న శాఖకు హండ్రెడ్ పర్సెంట్ న్యాయం చేయాలన్నదే. కానీ ఇది కొంత క్యాడర్‌కు, ఆయన పార్టీ జనసేన, కూటమి పార్టీ గెలుపునకు అద్భుతమైన విజయాన్ని అందించడంలో కీలకమైన కాపు సామాజికవర్గంలో మాత్రం కొంత అసంతృప్తి కనిపిస్తుంది. అసహనమూ బయలుదేరిందంటున్నారు.ఆయన వద్దకు వెళ్లిన కొందరు మాత్రమే వ్యక్తిగతంగా ప్రయోజనం, లబ్ది పొందుతున్నా రు కానీ, కాపు సామాజికవర్గం గురించి పవన్ కల్యాణ్ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో విజయం అందించిన కాపు సామాజికవర్గానికి ఏదో ఒక ప్రయోజనం చేకూరుస్తారని పవన్ కల్యాణ్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు కాపులు. ముఖ్యమంత్రి కాకపోయినా ఉప ముఖ్యమంత్రి అయినా పెద్దగా రెస్పాన్స్ లేదు. ఎనిమిది నెలలు దాటుతున్నా... అయితే కాపు సామాజికవర్గం నుంచి కూడా ఈ విషయంలో పెద్దగా ఎవరూ బయటపడలేదు. అందరూ మౌనంగానే ఉన్నారు. ఎనిమిది నెలలయినా తమ గురించి, తమ కమ్యునిటీ గురించి పట్టించుకోవడం లేదన్న కొంత అసంతృప్తి అయితే ఉభయగోదావరి జిల్లాల్లో కనిపిస్తుంది. గత ఎన్నికల్లో తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో కూటమి పార్టీలు క్లీన్ స్వీప్ చేశాయి. ఆ జిల్లాలపై కూడా ప్రత్యేకంగా పవన్ కళ్యాణ్ ఫోకస్ పెట్టింది లేదు. పర్యటించింది కూడా తక్కువే. మంత్రి వర్గ సమావేశాల్లోనూ తమ కమ్యునిటీ ప్రయోజనాల గురించి ప్రస్తావించిన సందర్భం లేకపోవడం వారిని ఒకరకంగా ఇబ్బంది పెడుతుంది. ప్రస్తుతానికి వారు సైలెంట్ గా ఉన్నప్పటికీ, కొద్దికాలమైన తర్వాత అయినా తమను గురించి పట్టించుకుంటారన్న ఆశతో ఉన్నారు. మరి పవన్ ఏం చేస్తారో అన్నది వేచిచూడాల్సిందే.

# టెక్నాలజీ సాయంతో గంజాయి పట్టివేత

నెల్లూరు, ఫిబ్రవరి 17(శ్రీచక్ర) , నెల్లూరు గంజాయి రవాణాకు స్టాక్ పాయింట్‌గా మారిందన్న ఆరోపణలు ఇటీవల ఎక్కువయ్యాయి. ఒరిస్సాతోపాటు ఏపీలోని విశాఖ ప్రాంతాల నుంచి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు నిత్యం గంజాయి అక్రమ రవాణా జరుగుతూనే ఉంది. తరచూ హైవేపై పోలీసుల తనిఖీల్లో విలువల కొద్దీ పట్టుబడుతున్న గంజాయి నిల్వలే అందుకు నిదర్శనం. గంజాయి రవాణా స్టార్టింగ్ పాయింట్ నుంచి డెలివరీ పాయింట్ వరకు నేరుగా ఒకేసారి సరఫరా చేయడం సాధ్యం కాదు. ఎందుకంటే నిత్యం వాటిపై నిఘా ఉండడం. విశాఖ నుంచి నేరుగా ఒక్కసారిగా తమిళనాడు లేదా కర్ణాటక లకు తరలించడం సాధ్యం కాకపోవడంతో నెల్లూరును స్టాక్ పాయింట్‌గా ఏర్పాటు చేసుకుని ఇక్కడి నుంచి అనువైన రోజున ఇతర రాష్ట్రాలకు తరలిస్తోంది గంజాయి మాఫియా.ఈ క్రమంలోనే పక్కా సమాచారం పోలీసులకు అందింది. ఇటీవల నెల్లూరు నగరంలో గంజాయి వాడకం ఎక్కువ కావడంతో నిత్యం ఏదో ఒకచోట అల్లర్లు, ఘర్షణలు, హత్యలకు కూడా దారి తీసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇందులో భయానకరమైన విషయం ఏంటంటే ఇటీవల కాలంలో విద్యార్థులు కూడా గంజాయి బానిసలుగా మారుతున్నారు. నెల్లూరు పోలీసులు నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్‌లో గంజాయి సేకరిస్తున్నది అధిక సంఖ్యలో విద్యార్థులుగా గుర్తించి పోలీసులే షాక్ అయ్యారు.నిత్యం నిఘా ఉంచిన గంజాయి విక్రయాలు ఎక్కడ జరుగుతున్నాయి. ఎక్కడినుంచి కొనుగోలు చేస్తున్నారు. గంజాయి సేవించడం అనేది ఎక్కడ జరుగుతుంది అన్న విషయంలో పోలీసులు చాలా రోజులుగా సమాచారం రాబట్ట లేకపోయారు. తాజాగా నెల్లూరు నగరంలోని మూతపడ్డ ట్రస్ట్ హాస్పిటల్ ఆవరణలో స్మైలింగ్ సహా గంజాయి సేవించే వారు అధికంగా వస్తూ పోతున్నట్లు గుర్తించారు. నేరుగా అక్కడకు పోలీసులు వెళ్లాలంటే దాడులకు తెగబడే అవకాశం ఉంది. అలాగని ఫార్మర్లను పంపిన కూడా ప్రమాదం. కాబట్టి అక్కడ గంజాయి జాడ నిర్ధారించుకునేందుకు నెల్లూరు పోలీసులు టెక్నాలజీని ఉపయోగించారు.డ్రోన్ల సాయంతో ఆ పరిసరాలన్నీ వీడియో రికార్డ్ చేసి అక్కడ అనుమానిత వ్యక్తులు వస్తూపోతుండడం అలాగే గంజాయి సేవిస్తున్న విషయాన్ని నిర్ధారించుకున్నాక పోలీసులు ఒక్కసారిగా రైడ్ నిర్వహించారు. గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఇందులో ఒకడు.. సజ్జా సాయి. ఆటోడ్రైవర్‌గా ఉన్న సాయి నెల్లూరులో గంజాయి పెడలర్ గా వ్యవహరిస్తున్నాడు. అజీజ్ అనే మరో వ్యక్తి ఒరిస్సా నుంచి భారీగా గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు పోలీసులు విచారణలో తేల్చారు. ఇక తోసిఫ్ అనే వ్యక్తి ఈ ఇద్దరి నుంచి తీసుకుని గంజాయి అమ్ముకుంటున్న వ్యక్తిగా గుర్తించారు.పోలీసులు జరిపిన దాడుల్లో ముగ్గురి నుంచి భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు నిత్యం గంజాయి సేవిస్తున్న వారిలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్నట్టు గుర్తించారు. వారందరికీ తల్లిదండ్రుల సమావేశంలో కౌన్సిలింగ్ ఇవ్వాలని పోలీసులు నిర్ణయం తీసుకున్నారు. మిగిలిన వారిపై ఎవరెవరు అక్కడికి వచ్చి గంజాయి కొనుగోలు చేస్తున్నారో వారందరిపై కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నారు నెల్లూరు పోలీసులు

# షర్మిల దెబ్బకు కాంగ్రెస్ క్లీన్ బౌల్డ్

విజయవాడ, ఫిబ్రవరి 17(శ్రీచక్ర) , సహజంగా అధికారపార్టీపై ప్రజల్లో వ్యతిరేకత ఉంటుంది. ప్రతిపక్షపార్టీలను ఎవరూ పట్టించుకోరు. అధికారంలో లేని వారిని విమర్శించి కూడా ప్రయోజనం లేదు. ఎందుకంటే వారు పవర్ లో లేరు కాబట్టి విమర్శలు చేసినా వారు చేసేది శూన్యమే. కానీ విచిత్రంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వం పట్ల సాఫ్ట్ కార్నర్ గా ఉండటం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. ఇలా అయితే ఉన్ననాలుగు ఓట్లు కూడా వచ్చే అవకాశం లేదని సొంత పార్టీ నేతలే అంటున్నారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రఘువీరారెడ్డి, సాకే శైలజానాథ్, గిడుగు రుద్రరాజు వంటి వారు నాటి అధికార పార్టీనే లక్ష్యంగా చేసుకుని పోరాడిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలే గుర్తు చేస్తున్నారు.. కానీ వైఎస్ షర్మిల పీసీసీ చీఫ్ అయిన నాటి నుంచి తన సోదరుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడాన్ని తప్పుపడుతున్నారు. జగన్ పై ఎన్ని విమర్శలు చేసినా ఇప్పుడు ప్రయోజనం లేదు. ఎందుకంటే జగన్ అధికారంలో లేరు. ఆయనను విమర్శించినా జనం పెద్దగా పట్టించుకోరు. ఆయన చేతుల్లో ఏమీ లేదు. మొన్నటి ఎన్నికల్లో దారుణంగా ఓటమి పాలయి తన ఇంటికే పరిమితయ్యారు. అలాంటి జగన్ పై రోజూ విమర్శలు చేయడం వల్ల ఏం ప్రయోజనం చెల్లీ అంటూ నేతలు ప్రశ్నిస్తున్నారు. వచ్చే ఎన్నికలకు ఇంకా సమయం ఉంది. ఎన్నికల సమయంలో విమర్శలు చేసినా అర్థముంది. కానీ ఇప్పుడు జగన్ పై చేసే విమర్శలకు, ఆరోపణలకు విలువలేదన్న విషయం షర్మిలమ్మకు తెలియదా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కానీ అవకాశమొచ్చినప్పుడల్లా జగన్ ను వైఎస్ షర్మిల విమర్శించడాన్ని ప్రజలు కూడా పార్టీ పరంగా చూడటం లేదు. ఇది వ్యక్తిగత ద్వేషంతోనే విమర్శలు చేస్తున్నారన్నది బలంగా ముద్రపడిపోయింది. జగన్ గత ఎన్నికలలో ఓటమి పాలయింది తన వల్లనే అనుకునే భ్రమలో షర్మిల ఉందని, దాని నుంచి బయటకు వస్తేనే కొంత పార్టీతో పాటు ఆమెకు కూడా ప్రయోజనం అని నెట్టింట ప్రశ్నిస్తున్నారు. చచ్చిన పామును ఇంకా ఎంతకొట్టినా ప్రయోజనం ఏముంటుందని వారు అంటున్నారు. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ కు ఏపీలో ఒక్క శాతం ఓటు కూడా పెరగలేదు. ఎందరు పీసీసీ చీఫ్ లుగా మారినా కాంగ్రెస్ ను జనం ఆదరించలేదు. ఒక్క సీటును కూడా కాంగ్రెస్ పార్టీ గత మూడు ఎన్నికల్లో గెలుచుకోలేకపోయింది. పైగా వైఎస్ షర్మిల మిగిలిన పీసీసీ చీఫ్ లకు భిన్నంగా అధికార పార్టీ పట్ల మెతక వైఖరి తగదని సూచిస్తున్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించకపోగా, ప్రతపక్ష పార్టీపై చిందులు తొక్కినందున కాంగ్రెస్ తో పాటు కూటమి పార్టీలకు కూడా నష్టమేనని, అది జగన్ కు లాభిస్తుందన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. కానీ షర్మిల మాత్రం తన తీరును మార్చుకోవడం లేదు. మీడియా సమావేశం పెట్టినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా అది జగన్ కు వ్యతిరేకంగానే ఉండటంతో పరోక్షంగా వైసీపీకి షర్మిల మేలు చేస్తున్నారన్న కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం మెతక వైఖరిని ప్రదర్శించినంత మాత్రాన ఓట్లు పెరుగతాయా? చెప్పు చెల్లీ అని కాంగ్రెస్ నేతలే ప్రశ్నిస్తున్నారు. మరి షర్మిలమ్మ దీనికి సమాధానం ఏంచెబుతారో చూడాలి.

# చింతమనేని చిరాకులేల...



ఏలూరు, ఫిబ్రవరి 17(శ్రీచక్ర) ,దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఫైర్ బ్రాండ్ లీడర్. ఎప్పుడూ ఏదో ఒక వివాదంలో ఉంటారు. ఆయన వివాదంలో లేకపోతేనే ఆశ్చర్యపోవాలి. అధికారంలో ఉన్నా లేకపోయినా చింతమనేని రూటే వేరు. తనపై అటెన్షన్ ఉండాలని చింతమనేని ఆకాంక్షిస్తారని భావించాలి. అందుకే తరచూ వివాదాలే రాజకీయంగా ఆయన ఎదుగుదలకు అడ్డంకిగా మారాయన్న కామెంట్స్ సొంత పార్టీ నుంచి వినపడుతున్నాయి. చింతమనేని ప్రభాకర్ సీనియర్ రాజకీయ నాయకుడు. 2019 ఎన్నికల్లో చింతమనే ప్రభాకర్ దెందులూరు నుంచి ఓటమి పాలయ్యారు. ఆయనపై వైసీపీ ప్రభుత్వం అనేక కేసులు నమోదు చేసింది. జైలుకు కూడా వెళ్లి వచ్చారు నేతలకు దిశానిర్దేశం నాడు పార్టీని ఇబ్బందుల్లో... 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత అప్పటి ఎమ్మార్వో వనజాక్షిని బెదిరించిన వైనం చింతమనేని ప్రభాకర్ ను రాజకీయంగా ఇబ్బందులపాలు చేసింది. అంతేకాదు పార్టీ ప్రతిష్టను కూడా దిగజార్చింది. అయినా తగ్గేదేలే అన్నట్లు ఆయన తీరు ఉంటుంది. చింతమనేని ప్రభాకర్ నిత్యం ప్రజల్లో ఉంటారు. అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ కొంత మంచిపేరు తెచ్చుకుంటారు. కానీ ఆ మంచి పేరు వివాదాలతోనే తనకు తానే చెరిపేసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీని మాత్రమే నమ్ముకున్న చింతమనేని 2019 ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై కూడా హాట్ కామెంట్స్ చేసి ఒకవర్గానికి దూరమయ్యారన్న వ్యాఖ్యలు పార్టీలో ఇప్పటికీ వినిపిస్తున్నాయ. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి సీనియర్ నేతగా ఉన్న ప్పటికీ ఆయనకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా పెద్దగా పదవులు దక్కలేదు. 2009, 2014లో వరసగా దెందులూరు నియోజకవర్గం నుంచి గెలిచిన చింతమనేని ప్రభాకర్ 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అయినా పార్టీ కోసం జెండా వదలలేదు. కార్యకర్తలకు అండగా నిలబడటంలో ముందున్నారు. అనేక కేసులు తనపై నమోదవుతున్నా చింతమనేని ప్రభాకర్ బెదరలేదు. భయపడలేదు. అలాగే అధికార పార్టీకి తలవంచే నైజం కాదు. అదే చింతమనేని ప్రభాకర్ లో ప్లస్ పాయింట్ అని తెలుగు తమ్ముళ్లు అంటారు? తాజాగా మరో వివాదం... తాజాగా మరో వివాదం ఆయన తన నెత్తిమీదకు తెచ్చుకున్నారు. ఒక వివాహ కార్యక్రమానికి హాజరైన చింతమనేని ప్రభాకర్ తనకారుకు అడ్డంగా నిలిపారని స్వయంగా తానే దిగి డ్రైవర్ ను దుర్భాషలాడిన వీడియో సామాజికమాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఆ వాహనం మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరిది కావడంతోనే అసలు సమస్య. దీంతో పార్టీ అధినేత చంద్రబాబును కలసి జరిగిన ఘటనపై ఆయన వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వల్లభనేని వంశీ తర్వాత కొడాలి నాని కూడా జైలుకు వెళతారని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత మరికొందరు నేతలు జైలుకు వెళతారన్న చింతమనేని అబ్బయ్య చౌదరి సాఫ్ట్ వేర్ కాదని, హార్డ్ వేర్ అని అన్నారు. మొత్తం మీద మరోసారి చింతమనేని వివాదానికి కేరాఫ్ అడ్రస్ గా మారడంతో పార్టీ నేతలు కూడా కొంత ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా చింతమనేనికి క్లాస్ పీకినట్లు తెలిసింది.

# లోకేష్ కోసం పవన్ తగ్గుతున్నారా...

విజయవాడ, ఫిబ్రవరి 17,(శ్రీచక్ర) ఎం గా ఉంటే ఏ రేంజ్ పరిపాలన అందిస్తాడో అని అందరూ మాట్లాడుకున్నారు. కేవలం గ్రామా పంచాయితీలను అభివృద్ధి చేయడమే కాదు, రాష్ట్రము లో ఏ సమస్య ఎదురైనా పవన్ కళ్యాణ్ తన గళాన్ని వినిపిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగులు తీయించాడు. దీంతో తెలుగు దేశం పార్టీ క్యాడర్ లో, లీడర్స్ లో కాస్త అభద్రతా భావం కలిగింది.ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి గా పవన్ కళ్యాణ పాలన ఏ స్థాయిలో ఉందో మనమంతా చూస్తూనే ఉన్నాము. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల సమయంలోనే ఆయన పాలనలో గ్రామా పంచాయితీలు 70 సంవత్సరాలుగా చూడని అద్భుతమైన పురోగతిని చూసింది. పవన్ కళ్యాణ్ లాంటి లీడర్ అధికారం లో ఉంటే ఇలాంటి అద్భుతాలే జరిగతాయని ప్రజలు మాట్లాడుకున్నారు,ఆయన ఇమేజ్ జనాల్లో విపరీతంగా పెరిగిపోయింది. డిప్యూటీ సీఎం గా ఉంటేనే ఇన్ని చేస్తున్నాడంటే, ఇక సీఎం గా ఉంటే ఏ రేంజ్ పరిపాలన అందిస్తాడో అని అందరూ మాట్లాడుకున్నారు. కేవలం గ్రామా పంచాయితీలను అభివృద్ధి చేయడమే కాదు, రాష్ట్రము లో ఏ సమస్య ఎదురైనా పవన్ కళ్యాణ్ తన గళాన్ని వినిపిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగులు తీయించాడు. దీంతో తెలుగు దేశం పార్టీ క్యాడర్ లో, లీడర్స్ లో కాస్త అభద్రతా భావం కలిగింది. క్రేజ్ మొత్తం కూటమి లో పవన్ కళ్యాణ్ కి మాత్రమే దక్కుతుంది, నారా లోకేష్ ని అసలు ఎవ్వరూ పట్టించుకోవడం లేదు, తండ్రి చాటు బిడ్డగానే ఆయన మిగిలిపోయేలా ఉన్నాడు అంటూ టీడీపీ మీడియా పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. దీంతో టీడీపీ క్యాడర్, టీడీపీ ఎమ్మెల్యే లు నారా లోకేష్ ని డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్ బాగా పెరిగింది. సోషల్ మీడియా లో అటు టీడీపీ అభిమానుల మధ్య, ఇటు జనసేన అభిమానుల మధ్య ఈ అంశంపై పెద్ద ఎత్తున గొడవలు కూడా జరిగాయి. నారా లోకేష్ ని డిప్యూటీ సీఎం చేయడంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు, కానీ పవన్ కళ్యాణ్ ని మాత్రం సీఎం చేయాలి అనే డిమాండ్ ని తెర మీదకు తీసుకొచ్చారు. ఈ అంశం ఇరు పార్టీల అదిష్టానాల వరకు వెళ్లడంతో వెంటనే స్పందించి ఫుల్ స్టాప్ పెట్టారు. పవన్ కళ్యాణ్ అయితే రిపబ్లిక్ డే రోజున అభిమానులు ఓర్పు వహించాలి అంటూ పెద్ద లేఖనే రాసుకొచ్చాడు.ఆరోజు నుండి వరుసగా 15 రోజుల పాటు పవన్ కళ్యాణ్ అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు. మళ్ళీ చాలా కాలం



తర్వాత ఇప్పుడు మళ్ళీ ప్రభుత్వ కార్యక్రమాలతో బిజీ అయ్యాడు. ఈ 15 రోజులు ఎందుకు ఆయన అంత మౌనం వహించాడు?, నిజంగా ఆరోగ్యం బాగాలేక కనిపించలేదా, లేదా లోకేష్ ని హైలైట్ చేయడానికి, ఈయన లౌ ప్రొఫైల్ ఇక నుండి మైంటైన్ చేయాలనీ ఫిక్స్ అయ్యాడా? అనే సందేహాలు అభిమానుల్లో తలెత్తుతున్నాయి. నిన్న జరిగిన మ్యూజికల్ నైట్ లో పవన్ కళ్యాణ్ నారాలోకేష్ గురించి మాట్లాడుతూ 'ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తుని తీర్చి దిద్దడంలో కీలకమైన అడుగులు వేస్తున్న లోకేష్ గారికి' అంటూ సంబోదించాడు. ఇది పవన్ కళ్యాణ్ యాదృచ్ఛికంగా అన్న మాటలా?, లేకపోతే భవిష్యత్తులో మనం లోకేష్ ని మోయాలి అంటూ తన అభిమానులను ప్రిపేర్ చేయడానికి ఇప్పటి నుండే రెడీ చేస్తున్నాడా అనే సందేహిస్తున్నారు.ఓజీ క్రేజీ మాములుగా లేదుగాపవన్ కళ్యాణ్ నటిస్తున్న చిత్రాలలో ఓజీ క్రేజ్ రోజురోజుకి బౌండరీలు దాటుతుంది. ఆ సినిమా పేరు వినిపిస్తే చాలు, ఏ సభా ప్రాంగణం అయినా ప్రకంపనలతో హోరెత్తిపోతుంది. ఇంత క్రేజ్ ఒక సినిమాకి చూసి మన తెలుగు ఆడియన్స్ చాలా కాలమే అయ్యింది. 'పుష్ప 2?కి కూడా విడుదలకు ముందు ఈ స్థాయి క్రేజ్ ని చూడలేదు. సుజిత్ కి కేవలం రెండు సినిమాల అనుభవం మాత్రమే ఉంది. ఏ స్టార్ హీరో అయినా పెద్ద డైరెక్టర్ తో చేస్తే క్రేజ్ వస్తుంది, అది సహజం. కానీ పవన్ కళ్యాణ్, సుజిత్ తో సినిమాని ప్రకటించినా ఇంత క్రేజ్ రావడానికి ప్రధాన కారణం, నేటి తరం ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టుగా పవన్ కళ్యాణ్ సినిమా తీస్తుండడం వల్లే. ఈమధ్య కాలంలో పవన్ కళ్యాణ్ ఏ ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్లినా అభిమానులు ఓజీ, ఓజీ అని నినాదాలు చేయడం ఆయన్ని ఎంతగా ఇబ్బంది పెట్టాయో మన అందరికీ తెలిసిందే. విజయవాడ లో సీఎం చంద్రబాబు నాయుడుసతీమణి నారా భువనేశ్వరి గారి ఆద్వర్యం లో తలసేమియా వ్యాధి బాధితులకు సహాయం చేయడం కోసం , ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఒక మ్యూజిక్ నైట్ ని నిర్వహించారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ ఒక్క పైసా రెమ్యూనరేషన్ కూడా ఆశించకుండా, ఈ మ్యూజిక్ నైట్ ని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ పేరుతో నిర్వహించాడు. ఈ ఈవెంట్ కి సీఎం చంద్రబాబు నాయుడు మరియు ఆయన కుటుంబ సభ్యులతో పాటు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు. అయితే ఈ ;ప్రోగ్రాం మొత్తంలో పవన్ కళ్యాణ్ క్రేజ్ ఒక రేంజ్ లో డామినేట్ చేసింది

# స్పోర్ట్స్ న్యూస్

## కొత్త వివాదానికి తెరలేపిన పాకిస్థాన్.. కనిపించని భారత్ జెండా..!



ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఈ నెల 19న మొదలుకానున్నది. పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వబోతున్నది. ప్రారంభ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో ఆతిథ్య పాకిస్థాన్ తలపడనున్నది. అయితే, భారత్ జట్టు మ్యాచులన్నీ దుబాయిలో ఆడుంది. ఐసీసీ ఈవెంట్ హైబ్రిడ్ మోడల్‌లో జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ వెంట్‌కు ముందు పాకిస్థాన్ కొత్త వివాదానికి తెరలేపింది. అయితే, ఐసీసీ నిబంధనల ప్రకారం ఏదైనా టోర్నీ జరుగుతున్న సమయంలో.. టోర్నీలో పాల్గొనే జట్లకు సంబంధించిన జెండాలను ఎగుర వేయాల్సి ఉంటుంది. చాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా కరాచీ స్టేడియంలో భారత జెండాను పాకిస్థాన్ ఎగుర వేయలేదు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పలువురు పాక్ చర్యలపై మండిపడుతున్నారు.కరాచీ స్టేడియంలో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ ఇంగ్లాండ్ జట్ల మ్యాచ్‌లు జరుగనున్నాయి. టోర్నీలో పాల్గొంటున్న ఏడు దేశాల జెండాలను కరాచీ స్టేడియంపై కనిపించాయి. ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్ మ్యాచ్‌లు కరాచీ స్టేడియంలో షెడ్యూల్ చేయలేదు. అయినా.. ఆ రెండు దేశాల జెండాలను మాత్రం ఎగుర వేశారు. వాస్తవానికి భద్రతా కారణాలను చూపుతూ భారత జట్టు చాంపియన్స్ ట్రోఫీ కోసం పాక్‌కు వెళ్లేందుకు నిరాకరించింది. దాంతో ఐసీసీ టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు పాకిస్థాన్‌ను ఒప్పించింది. భారత్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే.. దుబాయిలోనే ఫైనల్ జరుగుతుంది. లేకపోతే పాక్‌లో జరుగుతుంది. బీసీసీఐ, పీసీబీ, ఐసీసీ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం.. భారత్ ఆతిథ్యం ఇవ్వనున్న ఐసీసీ ఈవెంట్స్‌లో సైతం పాకిస్థాన్ హైబ్రిడ్ మోడల్‌లోనే ఆడుతుంది.

## చాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియాకు షాక్..! ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడ్డ స్టార్ క్రికెటర్..!

ఐసీసీ చాంపియన్ ట్రోఫీ పాకిస్థాన్‌లో ఈ నెల 19 నుంచి మొదలుకానున్నది. టీమిండియా తన మ్యాచులన్నీ దుబాయి వేదికగా ఆడనున్నది. చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా తొలి మ్యాచ్‌ను 20న బంగ్లాదేశ్‌తో ఆడనున్నది. మెగా ఈవెంట్‌కు ముందు టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడ్డాడు. మోకాలి గాయంతో బాధపడుతున్నాడు. ప్రాక్టీస్ సెషన్‌లో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా వేసిన బంతిని పంత్ భారీ షాట్ ఆడేందుకు యత్నించాడు. అయితే, బంతిని ఎడమ మోకాలిని తాగింది. దాంతో పంత్ నొప్పితో విలవిలలాడిపోయాడు. వెంటనే ఫిజియో కమలేష్ జైన్ ప్రాథమిక చికిత్స అందించాడు. ఆ తర్వాత గాయం పరిస్థితిని అంచనా వేసేందుకు నెట్స్ నుంచి బయటకు తీసుకువచ్చారు. మొదటల్లో కాస్త నొప్పి ఎక్కువగానే ఉన్నా.. గాయం అంత తీవ్రంగా ఏమీ లేదని తెలుస్తుంది. కొద్దిసేపటి తర్వాత మళ్లీ పంత్ ప్యాడ్స్ ధరించి ప్రాక్టీస్ కోసం నెట్స్‌లో చేరాడు. డ్రెస్సింగ్ రూమ్ నుంచి నెట్స్‌కు చేరుకొని.. అక్షర్ పటేల్‌తో సరదాగా కనిపించాడు.



పంత్ తొలిసారిగా చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా తరఫున బరిలోకి దిగబోతున్నాడు.చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా మ్యాచులన్నీ దుబాయి ఇంటర్నేషనల్ స్టేడియంలో ఆడుతుంది. 20న బంగ్లాదేశ్‌తో తొలి మ్యాచ్ ఆడుతుంది. 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతుంది. ఆ తర్వాత న్యూజిలాండ్‌తో ఆడుతుంది. గ్రూప్-ఏ, గ్రూప్-బీలో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు సెమీస్‌కు వెళ్తాయి. ఇదిలా ఉండగా టీమిండియా ఇప్పటి వరకు రెండుసార్లు చాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. 2002లో శ్రీలంకతో సంయుక్త విజేతగా నిలిచింది. 2013లో భారతదేశం ఐదు పరుగుల తేడాతో ఆతిథ్య ఇంగ్లాండ్‌ను ఓడించింది. ఇదిలా ఉండగా.. చాంపియన్స్ ట్రోఫీ కోసం దుబాయి చేరిన ఆటగాళ్లు ప్రాక్టీస్ ప్రారంభించారు. కటక్‌లో ఇంగ్లాండ్‌పై సెంచరీ చేసిన కెప్టెన్ రోహిత్, చివరి మ్యాచ్‌లో అర్ధ సెంచరీతో రాణించిన విరాట్ కోహ్లీ మంచి మూడ్‌లో కనిపించారు. బ్యాట్స్‌మెన్ నెట్ ప్రాక్టీస్ సమయంలో హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, పంత్‌తో ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ ప్రాక్టీస్ చేయించాడు. మహమ్మద్ షమీ బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్‌తో ఎక్కువ సమయం గడిపాడు.

## ముంబై ఇండియన్స్ షెడ్యూల్ ఇదే.. ఆ జట్టుతోనే తొలి మ్యాచ్!

భారత క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 సీజన్ షెడ్యూల్‌ను బీసీసీఐ ప్రకటించింది. ఈ సారి చాలా ముందుగానే ఈ క్యాష్ రిచ్ లీగ్‌కు తెరలేవనుంది. మార్చి 22నుంచి మే 25 వరకు ఈ ధనాధన్ లీగ్ అభిమానులను అలరించనుంది. మొత్తం 65 రోజుల పాటు 74 మ్యాచ్‌లతో ఈ క్రికెట్ పండుగ సాగనుంది. ఐపీఎల్‌లోనే మోస్ట్ సక్సెస్‌ఫుల్ టీమ్ అయిన ముంబై ఇండియన్స్.. తమ తొలి మ్యాచ్‌ను మరో సక్సెస్ టీమ్ అయిన చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది.చెన్నై వేదికగా మార్చి 23న ఈ మ్యాచ్ జరగనుంది. ఈ రెండు జట్లు ఐపీఎల్‌లో ఐదేసి టైటిళ్లు గెలిచిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2025 లీగ్ దశలో ముంబై ఇండియన్స్ మొత్తం 7 మ్యాచ్‌లు ఆడనుంది. హోమ్ గ్రౌండ్‌లో ,ప్రత్యర్థి వేదికపై ఏడేసి మ్యాచ్‌ల్లో బరిలోకి దిగనుంది. ఐపీఎల్ సీడింగ్‌లో గ్రూప్-బీలో ఉన్న ముంబై ఇండియన్స్.. సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్, లక్నోలతో రెండేసి మ్యాచ్‌లు ఆడనుంది. గ్రూప్-ఏలో ఉన్న కేకేఆర్, ఆర్‌సీబీ, రాజస్థాన్ రాయల్స్, సీఎస్‌కే, పంజాబ్ కింగ్స్‌లతో ఒక్కో మ్యాచ్‌లో తలపడనుంది.మార్చి 23: సీఎస్‌కే వర్సెస్ ముంబై ఇండియన్స్(చెన్నై)-రాత్రి 7.30 గంటలకుమార్చి 29: గుజరాత్ టైటాన్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్(అహ్మదాబాద్)-రాత్రి 7.30 గంటలకుమార్చి 31: ముంబై ఇండియన్స్ వర్సెస్ కోల్‌కతా నైట్ రైడర్స్ (ముంబై)- రాత్రి 7.30 గంటలకు
చిఖఒ 2025: సదర్లాండ్ తీన్మార్.. కుప్పకూలిన ముంబై ఇండియన్స్!"చిఖఒ 2025: సదర్లాండ్ తీన్మార్.. కుప్పకూలిన ముంబై ఇండియన్స్!"
ఏప్రిల్ 4: లక్నో సూపర్ జైంట్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ (లక్నో)-రాత్రి 7.30 గంటలకుఏప్రిల్ 7: ముంబై ఇండియన్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ముంబై) -రాత్రి 7.30 గంటలకుఏప్రిల్ 13: ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ (ఢిల్లీ)-రాత్రి 7.30 గంటలకులక్ అంటే నీదే కాక.. అన్‌సోల్డ్‌గా నిలిచి కెప్టెన్ అయ్యావ్!"లక్ అంటే నీదే కాక.. అన్‌సోల్డ్‌గా నిలిచి కెప్టెన్ అయ్యావ్!"ఏప్రిల్ 17: ముంబై ఇండియన్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్(ముంబై)-రాత్రి 7.30 గంటలకుఏప్రిల్ 20: ముంబై ఇండియన్స్ వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్ (ముంబై)-రాత్రి 7.30 గంటలకు
ఏప్రిల్ 23: సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ ముంబై ఇండియన్స్ (హైదరాబాద్)-రాత్రి 7.30 గంటలకుఏప్రిల్ 27: ముంబై ఇండియన్స్ వర్సెస్ లక్నో సూపర్ జైంట్స్ (ముంబై)-మధ్యాహ్నం 3:30 గంటలకుమే 1: రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ (జైపూర్)- రాత్రి 7.30 గంటలకు
మే 6: ముంబై ఇండియన్స్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ (ముంబై)- మధ్యాహ్నం 3:30 గంటలకుమే 11: పంజాబ్ కింగ్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ (ముల్లన్పూర్)- మధ్యాహ్నం 3:30 గంటలకుమే 15: ముంబై ఇండియన్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ (ముంబై)-రాత్రి 7.30 గంటలకుముంబై ఇండియన్స్ జట్టు:జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రోహిత్ శర్మ, తిలక్ వర్మ, ట్రెంట్ బౌల్ట్‌నమన్ ధీర్, రాబిన్ మింజ్, కరణ్ శర్మ, రయన్ రికెల్టన్, దీపక్ చహర్, ముజీబ్ ఉర్ రహ్మాన్(రిప్లేస్‌మెంట్), విల్ జాక్స్, అశ్వనీ కుమార్‌మిచెల్ సాంట్నర్, రీస్ టోప్లే, కృష్ణన్ శ్రీజిత్, రాజ్ అంగద్ బవా, సత్యనారాయణ రాజు, బేవన్ జాకబ్స్, అర్జున్ టెండూల్కర్, లిజాద్ విలియమ్స్, విగ్నేష్ పుతూర్.



## మార్చి 22 నుంచి ఐపీఎల్

ముంబై, ఫిబ్రవరి 17, అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 షెడ్యూల్ వచ్చేసింది. 2 నెలలకుపైగా జరిగే ఈ మెగాటోర్నీ షెడ్యూల్ ను బీసీసీఐ అధికారికంగా రిలీజ్ చేసింది. మార్చి 22 నుంచి మే 25 వరకు ఈ టోర్నీ మ్యాచ్ లు జరుగుతాయి. ఆరంభ మ్యాచ్ డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరుగుతుంది. ఈసారి హైదరాబాద్ లో ఒక క్వాలిఫయర్, ఎలిమేనటర్ మ్యాచ్ జరుగుతుంది. గతేడాది జరిగిన మెగా వేలంలో కనకవర్షం కురిపించి, తమకు నచ్చిన ఆటగాళ్లను జట్టులోకి తీసుకున్నాయి ఫ్రాంచైజీలు. దీంతో ఈ సారి ఎలాగైనా టైటిల్ కొట్టాలని ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటికే చెన్నై, గుజరాత్ లాంటి జట్లు ట్రైనింగ్ సెషన్లు కండక్ట్ చేశాయి. మరికొన్ని అదే దారిలో ఉన్నాయి. ఐపీఎల్ సిస్టర్ లీగ్ డబ్ల్యూపీఎల్ స్టార్టైనా క్రమంలో అభిమానులు అంతా టీ20 మూడ్ లోకి వెళ్లిపోయారు. తమ అభిమాన ప్లేయర్లను ఎప్పుడెప్పుడు మైదానంలో చూస్తామా..? అని ఆరాట పడుతున్నారు.తాజాగా షెడ్యూల్ కూడా విడుదల అవడంతో అభిమానులు ఫుల్ యాక్టివ్ మోడ్ లోకి వచ్చారు. తమ టీమ్ కు సంబంధించిన డేట్లను మెమరైజ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక ఐపీఎల్ టైటిల్ ను ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఐదేసి సార్లు నెగ్గి టోర్నీలో అత్యంత విజయవంతమైన జట్లుగా నిలిచాయి.




ఈడెన్ గార్డెన్స్ లో ఫైనల్..

లీగ్ షెడ్యూల్ తో పాటు నాకౌట్ మ్యాచ్ లను కూడా ఈసారి ప్రకటించారు. మే 20న క్వాలిఫయర్ -1, 21న ఎలిమినేటర్ మ్యాచ్ లు హైదరాబాద్ లో జరుగుతాయి. మే 23న క్వాలిఫయర్-2, మే-25న ఫైనల్ మ్యాచ్ లు ఈడెన్ గార్డెన్స్ జరుగుతాయి. ఇక సన్ రైజర్స్ హైదరాబద్ జట్టు విషయానికొస్తే తొలి మ్యాచ్ ను మార్చి 23న రాజస్థాన్ రాయల్స్ జట్టుతో ఆడనుంది. సొంతగడ్డపై ఏడు, వేరే జట్ల వేదికలపై ఏడు మ్యాచ్ లను ఆడుతుంది. సొంతగడ్డపై రాజస్థాన్ తో పాటు లక్నో సూపర్ జెయింట్స్ (మార్చి 27న), గుజరాత్ టైటాన్స్ (ఏప్రిల్ 6), పంజాబ్ కింగ్స్ (ఏప్రిల్ 12), ముంబై ఇండియన్స్ (ఏప్రిల్ 23), ఢిల్లీ క్యాపిటల్స్ (మే 5), కోల్ కతా నైట్ రైడర్స్ (మే 10న)తో ఆడుతుంది.

పరాయి గడ్డపై..

ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ వేరే జట్లతో అవే మ్యాచ్ లను ఆడుతుంది. ఢిల్లీ క్యాపిటల్స్ (మార్చి 30న), కోల్కతా నైట్ రైడర్స్ (ఏప్రిల్ 3), ముంబై ఇండియన్స్ (ఏప్రిల్ 17), చెన్నై సూపర్ కింగ్స్ (ఏప్రిల్ 25), గుజరాత్ టైటాన్స్ (మే 2), రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (మే 13న), లక్నో సూపర్ జెయింట్స్ తో (మే 18న) ఆఖరి లీగ్ మ్యాచ్ ను ఆడనుంది. ఇక ఈసారి లక్నో, గుజరాత్, ముంబై, ఢిల్లీ, కోల్ కతా జట్లతో రెండేసి మ్యాచ్ లను ఆడనుంది. రాజస్థాన్, చెన్నై, పంజాబ్, బెంగళూరుతో ఒక్కో మ్యాచ్ ఆడనుంది. ఇక గతేడాది సీజన్ లో అద్భుత ఆటతీరుతో ఫైనల్ కి చేరిన సన్ రైజర్స్ రన్నరప్ గా నిలిచింది. ఈసారి మాత్రం చాంపియన్ గా నిలవాలని అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ లోనూ మరింత పటిష్ట పరుచుకుంది.

## బీసీసీఐ రూల్స్.. డైట్ ఫుడ్ కోసం విరాట్ కోహ్లీ తిప్పలు

ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమ్ ఇండియా ఆటగాళ్లు దుబాయ్ చేరుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం అక్కడ ప్రాక్టీస్‌ను కూడా మొదలు పెట్టారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతోపాటు ఆటగాళ్లంతా నెట్స్‌లో చమటోడుస్తున్నారు. ఈ టూర్‌లో ఆటగాళ్లకు బీసీసీఐ పది షరతులు పెట్టిన విషయం తెలిసిందే. బీసీసీఐ (రూల్స్‌తో స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది.రూల్స్ ప్రకారం ఈ టూర్‌లో క్రికెటర్ల ఫ్యామిలీ, అధిక లగేజ్, వ్యక్తిగత సిబ్బందిని అనుమతించలేదు. దీంతో విరాట్ కోహ్లీ తన వ్యక్తిగత చెఫ్ ను తీసుకెళ్లలేని పరిస్థితి. డైట్ విషయంలో కఠినంగా ఉండే కోహ్లీకి ఇది పెద్ద సమస్యగా మారింది. దీంతో అతను తన డైట్ ఫుడ్ (ఆతివబి టనీనీట)ను బయట నుంచి ఆర్డర్ పెట్టుకున్నాడు. ప్రత్యేకంగా చెఫ్ లేకపోవడంతో లోకల్ టీమ్ మేనేజర్‌కు చెప్పి తనకు కావాల్సిన వాటిని తెప్పించుకున్నాడు. కోహ్లీ అభ్యర్థన మేరకు ఫేమస్ ఫుడ్ పాయింట్ నుంచి ఫుడ్ ప్యాకెట్లను తెప్పించి కోహ్లీకి అందించినట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఆ ఫుడ్‌ను కోహ్లీ అక్కడే తినేసి.. మరొక ప్యాకెట్‌ను జర్నీలో తినేందుకు తీసుకెళ్లాడు.కాగా, కొద్దిరోజుల క్రితం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత జట్టులో ఉన్న ఓ కీలక ఆటగాడు బీసీసీఐ నిబంధనలను తుంగలో తొక్కి భారీ లగేజీని స్వదేశానికి తీసుకొచ్చినట్టు తెలిసిందే. కొత్త నిబంధనల ప్రకారం విదేశీ పర్యటనకు వెళ్లే ఒక ఆటగాడు.. 150 కిలోల వరకు (ఆ తర్వాత బీసీసీఐ చెల్లించదు) మాత్రమే లగేజీని తెచ్చుకునే అవకాశముంది. కానీ సదరు క్రికెటర్ మాత్రం ఏకంగా 27 బ్యాగుల్లో 250 కిలోల లగేజీని తెచ్చినట్టు ప్రముఖ హిందీ పత్రిక ఓ కథనంలో పేర్కొంది. బ్యాగుల్లో 17 బ్యాట్లు, ఆ ఆటగాడి కుటుంబం, వ్యక్తిగత సిబ్బంది కోసం కొనుగోలు చేసిన విలువైన వస్తువులున్నట్టు తెలుస్తోంది. బోర్డుతో తనకున్న పరిచయాలతో అతడు లగేజీ బిల్ మొత్తం బీసీసీఐ ఖాతాలోనే వేసినట్టు సమాచారం. అయితే ఆ క్రికెటర్ ఎవరు? అనేది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్‌గా మారింది. దీంతో ఈ టూర్‌లో క్రికెటర్లకు బీసీసీఐ కఠిన బంధనలు పెట్టినట్లు తెలిసింది.




## మ్యాగీ తినేవాళ్లని స్టార్ క్రికెటర్లుగా మార్చాం: నీతా అంబానీ

టీమిండియా స్టార్ క్రికెటర్లు జస్‌ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మలతో పాటు చాలా మంది కుర్రాళ్ల ప్రతిభను ముంబై ఇండియన్సే వెలికి తీసిందని ఆ జట్టు యజమాని, రిలయన్స్ ఫౌండేషన్ ఛైరపర్సన్ నీతా అంబానీ వెల్లడించారు. హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రాల ప్రతిభను ఎలా గుర్తించామనే విషయాన్ని ఓ కార్యక్రమంలో పాల్గొన్న నీతా అంబానీ వెల్లడించారు.'ఐపీఎల్‌లో ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలకు ఫిక్స్‌డ్ బడ్జెట్ ఉంటుంది. ప్రతీ జట్టు ఆ మొత్తంలోనే ఆటగాళ్లను తీసుకోవాలి. దాంతో ప్రతిభ కలిగిన ఆటగాళ్లను తీసుకునేందుకు చాలా మార్గాలను అన్వేషించాం. ప్రతీ రంజీ మ్యాచ్‌కు వెళ్లాం. దేశవాళీ క్రికెట్ ద్వారా నాణ్యమైన ఆటగాళ్లను గుర్తించడం సులువవుతుందని మా టీమ్ భావించింది. ఇలా ఓ రోజు మా టీమ్ ఇద్దరూ కుర్రాళ్లను ఎంపిక చేసి ముంబై క్యాంప్‌కు తీసుకొచ్చింది.అప్పటికి వారిద్దరూ చాలా బక్కపలచగా ఉన్నారు. వారితో నేను ప్రత్యేకంగా మాట్లాడాను. గత మూడేళ్లగా మ్యాగీ, న్యూడుల్స్ మాత్రమే తిన్నామని చెప్పారు. ఎందుకని అడిగితే డబ్బులు లేవని బదులిచ్చారు. అలాంటి పరిస్థితుల్లోనూ వారు పట్టుదలతో మాట్లాడారు. వారి ఉత్సాహం, ఆట పట్ల ఉన్న అభిరుచిని గమనించా. ఆ ఇద్దరు ఎవరో కాదు ప్రస్తుత ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. అతని సోదరుడు కృనాల్ పాండ్యా. ఇది 2015లో జరిగింది.పాండ్యాను తొలి సారి రూ. 10 లక్షల కనీస ధరకు వేలంలో తీసుకున్నాం. ఇప్పుడు అతను మా కెప్టెన్. ఆ మరుసటి ఏడాది మా టాలెంట్ స్కౌట్ టీమ్ మరో ఆటగాడిని తీసుకొచ్చింది. అతని బౌలింగ్‌ను చూసి ఎంపిక చేసామని చెప్పారు. బాడీ లాంగ్వేజ్ చాలా విభిన్నంగా ఉంది. అతని బౌలింగ్‌ను మేం చూశాం. అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతను ఎవరో కాదు జస్‌ప్రీత్ బుమ్రా. అతని గురించి నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.గతేడాది మేం తిలక్ వర్మను జట్టులోకి తీసుకున్నాం. అతను ఇప్పుడు టీమిండియా కీలకమైన ప్లేయర్‌గా మారాడు. ముంబై ఇండియన్స్.. టీమిండియాకు ఓ నర్సరీలాంటిది. అద్భుతమైన ఆటగాళ్లను ఎప్పటికీ అందిస్తూ ఉంటుంది.'అని నీతా అంబానీ వెల్లడించారు.

# నల్ల ద్రాక్ష ఆరోగ్య రక్ష..!



నల్ల ద్రాక్షలో సహజ చక్కెరలు ఉండటం వల్ల మధుమేహం బాధితులకు మంచి పండుగా నిపుణులు చెబుతున్నారు. ఎండిన నల్ల ద్రాక్షలో పొటాషియం కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది బీపీని కంట్రోల్ చేయడంతో సహాయపడుతుంది. వీటిని తింటే రక్తనాళాలు రిలాక్స్ అవుతాయి. ఎండిన నల్ల ద్రాక్షలో ఐరన్ సైతం లభిస్తుంది. ఇది రక్తహీనత సమస్యను దూరం చేస్తుంది. ఎండిన నల్ల ద్రాక్ష తింటే ఆరోగ్యం మెరుగుపడుతుంది. నల్ల ద్రాక్ష, బ్లాక్ గ్రేప్స్.. చాలా మందికి ఇష్టమైన ఫ్రూట్స్.. అంతేకాదు.. ఇవి పుష్కలమైన పోషకాలతో ఉంటాయి. నల్ల ద్రాక్షలోని యాంటీ ఆక్సిడెంట్లు కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. విటమిన్ బితో పాటు ఫైబర్, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం వంటి


వ ం ూ ల కా ల ం

నల్లద్రాక్షలో సమృద్ధిగా లభిస్తాయి..నల్లద్రాక్షలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది మనలో రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లను దూరం చేస్తుంది. ఇందులో ఉండే కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం ఎముకలకు మంచిది. ఎముకల ఆరోగ్యాన్ని కాపాడి, బోలు ఎముకల సమస్య రాకుండా చేస్తుంది. అంతేకాదు..ఇందులో ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి బాడీలోని ఫ్రీ రాడికల్స్‌ని బ్యాలెన్స్ చేస్తాయి. దీంతో కొంతవరకూ క్యాన్సర్ తగ్గుతుంది.నల్లద్రాక్షలో ల్యూటిన్, జియాక్సంతిన్ వంటి సమ్మేళనాలు కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. వయసు పెరిగే కొద్దీ వచ్చే కంటి సంబంధిత సమస్యల్ని తగ్గిస్తాయి. క్షీణత, కంటి శుక్లం వంటి ప్రమాదాలు దూరమవుతాయి. నల్లద్రాక్షలోని యాంటీ ఆక్సిడెంట్స్ మంట, చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రెస్వెరాట్రాల్, ఫ్లేవనాయిడ్స్, ఆంథోసైనిన్స్ వంటి పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇది ఆక్సీకరణ ఒత్తిడి నుండి శరీరాన్ని కాపాడుతుంది. నల్లద్రాక్షలో పొటాషియం రక్తపోటుని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. రక్తపోటుని తగ్గించడం వల్ల స్ట్రోక్ ప్రమాదం కూడా తగ్గుతుంది.అంతేకాదు.. నల్లద్రాక్షలో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగు కదలికలను ఆరోగ్యంగా మార్చుతుంది. ఎండిన నల్ల ద్రాక్ష తింటే మలబద్దకం దూరం అవుతుంది. బరువు తగ్గాలనుకునేవారు నల్ల ద్రాక్ష తినటం మంచిది. ఇందులో అతితక్కువ క్యాలరీలు ,ఫైబర్ అధిక మొత్తంలో నీరు ఉంటుంది. నల్ల ద్రాక్షలో సహజ చక్కెరలు ఉండటం వల్ల మధుమేహం బాధితులకు మంచి పండుగా నిపుణులు చెబుతున్నారు. ఎండిన నల్ల ద్రాక్షలో పొటాషియం కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది బీపీని కంట్రోల్ చేయడంతో సహాయపడుతుంది. వీటిని తింటే రక్తనాళాలు రిలాక్స్ అవుతాయి. ఎండిన నల్ల ద్రాక్షలో ఐరన్ సైతం లభిస్తుంది. ఇది రక్తహీనత సమస్యను దూరం చేస్తుంది. ఎండిన నల్ల ద్రాక్ష తింటే ఆరోగ్యం మెరుగుపడుతుంది.

# మీ జీవితంలో ఒక్కసారైనా చూడాల్సిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు..!



ఉత్తరాఖండ్.. దేవభూమిగా పిలువబడే ఈ ప్రాంతం ఆధ్యాత్మికతకు నెలవు. ఇక్కడ అనేక పురాతన దేవాలయాలు ఉన్నాయి. ఇవి భక్తులకు మోక్షాన్ని ప్రసాదిస్తాయి. వీటిలో కొన్ని దేవాలయాలు భవిష్యత్తును సూచిస్తాయని నమ్ముతారు. జోషిమత్‌లో జ్యోతేశ్వర్ మహాదేవ్ ఆలయం ఉంది. ఇక్కడ స్వయంభువు శివలింగం ఉంది. ఈ ఆలయాన్ని ఎనిమిదో శతాబ్దంలో స్థాపించారు. ఇక్కడ 2500 సంవత్సరాల నాటి కల్పవృక్షం ఉంది. ఈ చెట్టు కింద ఆది శంకరాచార్యులు జ్ఞానం పొందారు. ఈ ఆలయం జ్ఞానానికి, ఆధ్యాత్మిక చింతనకు కేంద్రంగా విరాజిల్లుతోంది. ఈ దేవాలయాలు ఉత్తరాఖండ్‌లో చూడదగిన ప్రదేశాలు. ఇవి ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తాయి. ఇక్కడి ప్రశాంత వాతావరణం మనసుకు ఎంతో ఊరటనిస్తుంది.




జోషిమత్‌లో జ్యోతేశ్వర్ మహాదేవ్ ఆలయం ఉంది. ఇక్కడ స్వయంభువు శివలింగం ఉంది. ఈ ఆలయాన్ని ఎనిమిదో శతాబ్దంలో స్థాపించారు. ఇక్కడ 2500 సంవత్సరాల నాటి కల్పవృక్షం ఉంది. ఈ చెట్టు కింద ఆది శంకరాచార్యులు జ్ఞానం పొందారు. ఈ ఆలయం జ్ఞానానికి, ఆధ్యాత్మిక చింతనకు కేంద్రంగా విరాజిల్లుతోంది. ఈ దేవాలయాలు ఉత్తరాఖండ్‌లో చూడదగిన ప్రదేశాలు. ఇవి ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తాయి. ఇక్కడి ప్రశాంత వాతావరణం మనసుకు ఎంతో ఊరటనిస్తుంది.జోషిమఠ్‌లో గంధ మదన్ పర్వతంపై నరసింహ స్వామి ఆలయం ఉంది. ప్రపంచంలోనే నరసింహ స్వామి ప్రశాంత రూపంలో ఇక్కడ కొలువై ఉన్నాడు. ఇక్కడి విగ్రహం 10 అంగుళాల పొడవు ఉంటుంది. ఈయన్ని దర్శించుకుంటే కష్టాలు తొలగిపోతాయని నమ్ముతారు. కాలక్రమేణా నరసింహుని ఎడమ చేయి అరిగిపోతోంది. దీన్ని రుద్దడం వల్ల ప్రపంచంలోని పాపాలు తొలగిపోతాయని చెపుతారు. ఈ ఆలయం నరసింహ స్వామి కరుణకు ప్రతిరూపంగా నిలుస్తుంది.జోషిమఠ్‌లో గంధ మదన్ పర్వతంపై నరసింహ స్వామి ఆలయం ఉంది. ప్రపంచంలోనే నరసింహ స్వామి ప్రశాంత రూపంలో ఇక్కడ కొలువై ఉన్నాడు. ఇక్కడి విగ్రహం 10 అంగుళాల పొడవు ఉంటుంది. ఈయన్ని దర్శించుకుంటే కష్టాలు తొలగిపోతాయని నమ్ముతారు. కాలక్రమేణా నరసింహుని ఎడమ చేయి అరిగిపోతోంది. దీన్ని రుద్దడం వల్ల ప్రపంచంలోని పాపాలు తొలగిపోతాయని చెపుతారు. ఈ ఆలయం నరసింహ స్వామి కరుణకు ప్రతిరూపంగా నిలుస్తుంది.జోషిమఠ్‌లో నరసింహ ఆలయ సమీపంలో నవదుర్గ ఆలయం ఉంది. ఇక్కడ దుర్గాదేవి తొమ్మిది రూపాల విగ్రహం ఒకే శిలపై చెక్కబడి ఉంది. శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయనీ, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధదాత్రి అనే రూపాల్లో అమ్మవారు ఇక్కడ పూజలందుకుంటారు. నవరాత్రులప్పుడు ఇక్కడ భక్తులు ఎక్కువగా వస్తారు. ఈ ఆలయం దుర్గాదేవి శౌర్యానికి చిహ్నంగా నిలుస్తుంది.జోషిమఠ్‌లో నరసింహ ఆలయ సమీపంలో నవదుర్గ ఆలయం ఉంది. ఇక్కడ దుర్గాదేవి తొమ్మిది రూపాల విగ్రహం ఒకే శిలపై చెక్కబడి ఉంది. శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయనీ, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధదాత్రి అనే రూపాల్లో అమ్మవారు ఇక్కడ పూజలందుకుంటారు. నవరాత్రులప్పుడు ఇక్కడ భక్తులు ఎక్కువగా వస్తారు. ఈ ఆలయం దుర్గాదేవి శౌర్యానికి చిహ్నంగా నిలుస్తుంది.కర్ణ ప్రయాగలో అలకనంద, పిండార్ నదుల సంగమం దగ్గర ఉమా దేవి ఆలయం ఉంది. దీన్ని ఉమాశంకరి అని కూడా పిలుస్తారు. ఇక్కడ కాత్యాయని రూపంలో అమ్మవారిని పూజిస్తారు. శివుడిని భర్తగా పొందడానికి అమ్మవారు ఇక్కడ తపస్సు చేసిందని చెపుతారు. ఈ ఆలయం అమ్మవారి భక్తికి నిదర్శనంగా నిలుస్తుంది.

కర్ణ ప్రయాగలో అలకనంద, పిండార్ నదుల సంగమం దగ్గర ఉమా దేవి ఆలయం ఉంది. దీన్ని ఉమాశంకరి అని కూడా పిలుస్తారు. ఇక్కడ కాత్యాయని రూపంలో అమ్మవారిని పూజిస్తారు. శివుడిని భర్తగా పొందడానికి అమ్మవారు ఇక్కడ తపస్సు చేసిందని చెపుతారు. ఈ ఆలయం అమ్మవారి భక్తికి నిదర్శనంగా నిలుస్తుంది.గోపేశ్వర్‌లో ఉన్న గోపీనాథ్ ఆలయం శివునికి అంకితం చేయబడింది. ఉత్తరాఖండ్‌లో ఇది చాలా ఎత్తైన, పెద్ద దేవాలయం. దీనిని ఎనిమిదవ శతాబ్దంలో నిర్మించారు. ఇక్కడి శిల్పాలు చూపరులను ఆకట్టుకుంటాయి. గోపీనాథ్ ఆలయంలో 30 అడుగుల గర్భగుడి ఉంది. కత్యూరి పాలకులు ఈ ఆలయాన్ని కట్టించారని అంటారు. ఈ ఆలయం శివుని శక్తికి ప్రతీకగా నిలుస్తుంది.

గోపేశ్వర్‌లో ఉన్న గోపీనాథ్ ఆలయం శివునికి అంకితం చేయబడింది. ఉత్తరాఖండ్‌లో ఇది చాలా ఎత్తైన, పెద్ద దేవాలయం. దీనిని ఎనిమిదవ శతాబ్దంలో నిర్మించారు. ఇక్కడి శిల్పాలు చూపరులను ఆకట్టుకుంటాయి. గోపీనాథ్ ఆలయంలో 30 అడుగుల గర్భగుడి ఉంది. కత్యూరి పాలకులు ఈ ఆలయాన్ని కట్టించారని అంటారు. ఈ ఆలయం శివుని శక్తికి ప్రతీకగా నిలుస్తుంది.జోషిమఠ్ నుండి తపోవనం మీదుగా 21 కిలోమీటర్ల దూరంలో భవిష్య బద్రి ఆలయం ఉంది. అగస్త్య మహర్షి ఇక్కడ తపస్సు చేసారని చెబుతారు. సనత్ కుమార్ సంహిత ప్రకారం భవిష్యత్తులో బద్రీనాథుడు ఇక్కడే దర్శనం ఇస్తాడని చెపుతారు. ఆది శంకరాచార్యులు ఈ ఆలయాన్ని స్థాపించారు. ఇక్కడ నరసింహ విగ్రహం ప్రతిష్టించబడింది. విష్ణు ప్రయాగ సమీపంలోని జై, విజయ్ పర్వతాలు భవిష్యత్తులో కూలిపోతాయని అప్పుడు బద్రీనాథుడు ఇక్కడ కొలువుదీరుతాడని చెపుతారు. అందుకే దీనికి భవిష్యబద్రి అని పేరు వచ్చింది. ఈ ఆలయం భవిష్యత్తును సూచిస్తుందని భక్తులు నమ్ముతారు.జోషిమఠ్ నుండి తపోవనం మీదుగా 21 కిలోమీటర్ల దూరంలో భవిష్య బద్రి ఆలయం ఉంది. అగస్త్య మహర్షి ఇక్కడ తపస్సు చేసారని చెబుతారు. సనత్ కుమార్ సంహిత ప్రకారం భవిష్యత్తులో బద్రీనాథుడు ఇక్కడే దర్శనం ఇస్తాడని చెపుతారు. ఆది శంకరాచార్యులు ఈ ఆలయాన్ని స్థాపించారు.







# పాలల్లో ఈ పొడి కలిపి తాగారంటే కీళ్ల నొప్పులు పరార్..



మునగ ఆకుల పొడిలో అనేక ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది వివిధ ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి ఉపయోగించబడుతుంది. మునగ పొడిని పాలలో కలిపి తాగడం వల్ల అనేక ప్రయోజనాలు లభిస్తాయంటున్నారు ఆ రోగ్య నిపుణులు. ఇది ఎముకలను బలపరుస్తుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది డయాబెటిస్ రోగులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.. మునక్కాయలతో చేసిన వంటకాలు చాలా రుచిగా ఉంటాయి. అదేవిధంగా, వాటి ఆకులను కూడా వివిధ వంటకాలు చేయడానికి ఉపయోగిస్తారు. మునగ ఆకులు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. కానీ మునగ ఆకు పొడిని పలు ఆరోగ్య ఆరోగ్య సమస్యల నివారణకు ఉపయోగిస్తారని మీకు తెలుసా? అవును.. ఆయుర్వేదంలో మునగ పొడిలో అనేక ఔషధ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇది వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగించబడుతుంది. ఇందులో ప్రోటీన్, ఐరన్, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. అదనంగా ఇందులో ఫైబర్, విటమిన్లు కూడా పుష్కలంగా ఉంటాయి. మునగ పొడి కలిపిన పాలు తాగడం వల్ల పలు సమస్యలకు చక్కని ఉపశమనం లభిస్తుంది.చాలా మంది మునక్కాయలు తినడానికి ఇష్టపడతారు. మరికొందరు దాని ఆకులను ఉపయోగించి వివిధ రకాల వంటకాలను తయారు చేస్తారు. కొంతమంది మునగ ఆకులతో తయారు చేసిన పొడిని తినడానికి ఇష్టపడతారు. ఎందుకంటే అవి జీవక్రియను పెంచడం, జీర్ణవ్యవస్థకు మేలు చేయడం వంటి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుంది. ముఖ్యంగా మునగ పొడిని పాలల్లో కలిపి తాగడం వల్ల ఎముకలు బలపడతాయి. ఇందులో కాల్షియం, మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటాయి. పాలు, మునగ పొడి కలిపి తాగడం వల్ల ఎముకలు బలపడతాయి. ప్రతి సాయంత్రం టీకి బదులుగా పాలలో మునగ పొడి కలిపి తాగడం వల్ల ఎముకలు, కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.అలాగే మీరు బరువు తగ్గాలని చూస్తున్నట్లయితే, మునగ పొడిని తినవచ్చు. ఈ పొడిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. బరువు తగ్గడానికి ఈ పొడిని రోజూ పాలతో కలిపి తాగవచ్చు. అలాగే మీరు డయాబెటిస్‌తో బాధపడుతుంటే, మునగ పొడిని తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పొడి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ పొడిని ప్రతి ఉదయం లేదా సాయంత్రం పాలతో కలిపి తినాలి. లేదంటే గోరువెచ్చని నీటితో కలిపి కూడా తాగవచ్చు. రోగనిరోధక శక్తిని పెంచడానికి మునగ పొడిని ఆహారంలో జోడించవచ్చు. ఎందుకంటే ఇందులో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పొడిని తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి బలపడుతుంది.

# నకిలీ లోన్ యాప్‌లతో పెరుగుతున్న మోసాలు..




పెరిగిన టెక్నాలజీతో ప్రతి పనీ సులభంగా, వేగంగా జరుగుతోంది. ముఖ్యంగా బ్యాంకింగ్ కార్యకలాపాలు శరవేగంగా చేసుకోగలుగుతున్నాం. డిజిటల్ విప్లవంలో భాగంగా డిజిటల్ లెండింగ్ ప్లాట్ ఫాంల ఆవిర్భావం గణనీయంగా పెరిగింది. వీటిని ఉపయోగించి వ్యక్తిగత రుణాలను మొబైల్ ద్వారా కొన్ని నిమిషాల్లో పొందే అవకాశం కలిగింది. అలాగే బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్బీఎఫ్సీ) వివిధ రకాల రుణాలను అందజేస్తున్నాయి. భారీగా పెరిగిన ఇన్ స్టంట్ లోన్ యాప్ లలో ఏది నిజమో, ఏది అబద్ధమో తెలుసుకోవడం కష్టంగా మారింది. అయితే కొన్ని అంశాలను జాగ్రత్తగా గమనిస్తే ఫేక్ యాప్ లకు దూరంగా ఉండవచ్చు. సైబర్ నేరగాళ్లు అనేక నకిలీ యాప్ ల ద్వారా రుణాల పేరుతో ఆకర్షిస్తున్నారు. నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ప్రకటనలు, ఫోన్ కాల్స్ ద్వారా సంప్రదింపులు జరుపుతున్నారు త్వరిత ఆమోదం, తక్కువ వడ్డీ రేట్ల పేరుతో వల వేస్తున్నారు. రుణం ఆమోదం కోసం ముందుగా కొంత చెల్లించాలని చెప్పి, డబ్బులు దోచుకుంటున్నారు. లేకపోతే వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలిస్తున్నారు. నకిలీ రుణాల పేరుతో వల వేస్తున్న సైబర్ నేరగాళ్ల నుంచి రక్షణ కోసం కొన్ని విషయాలను గమనించాలి. తద్వారా అప్రమత్తంగా ఉండటానికి అవకాశం కలుగుతుంది.


# ప్రతి రోజూ యాలకులు తింటే మీ శరీరంలో కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు



యాలకులు కేవలం రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఇది మన ఆహారంలో ప్రాధాన్యత కలిగిన మసాలా దినుసుగా ఉపయోగించబడుతుంది. ముఖ్యంగా రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో యాలకులు కీలక పాత్ర పోషిస్తాయి. ఇందులో ఉండే ఔషధ గుణాలు మెటబాలిజాన్ని మెరుగుపరిచి, ఇన్సులిన్ ప్రభావాన్ని పెంచుతాయి. యాలకులలో ఉండే ఔషధ గుణాలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ముఖ్యంగా రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ఇది చాలా సహాయకారి. రోజూ యాలకులను తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉండటమే కాకుండా జీర్ణక్రియ మెరుగుపడటానికి కూడా తోడ్పడుతుంది.యాలకుల్లో మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్ అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు గుండె ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు, రక్త ప్రసరణను మెరుగుపరచడం, టాక్సిన్స్‌ను శరీరం నుంచి తొలగించడం, శక్తిని పెంచడం వంటి పనులను చేస్తాయి. యాలకులలోని యాంటీ ఆక్సిడెంట్స్ ఇన్సులిన్ ఉత్పత్తిని సమర్థవంతంగా నిర్వహించేలా చేస్తాయి.యాలకుల్లో ఉండే ఫైటోకెమికల్స్ శరీర జీవక్రియను మెరుగుపరుస్తాయి. దీనివల్ల శరీరంలో ఇన్సులిన్ ప్రభావం బాగా ఉంటుంది. యాలకులు తినడం వల్ల కార్బోహైడ్రేట్లు త్వరగా శక్తిగా మారుతాయి. ఫలితంగా రక్తంలో షుగర్ స్థాయిలు క్రమబద్ధంగా ఉంటాయి.

**ఎలా తీసుకోవాలి..? :** రోజూ ఉదయం ఒకటి లేదా రెండు యాలకులను నమిలి తింటే రక్తంలో షుగర్ స్థాయిలు సమతుల్యం అవుతాయి.రాత్రిపూట గ్లాసు నీటిలో రెండు లేదా మూడు యాలకులను నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగితే శరీరానికి డీటాక్సిఫికేషన్ అవుతుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి.ఎండిన యాలకులను పొడిగా తయారు చేసి రోజూ గోరువెచ్చని నీటి లేదా పాలలో కలిపి తాగడం ద్వారా షుగర్ నియంత్రణకు సహాయపడుతుంది.

యాలకులు, దాల్చిన చెక్కను సమానంగా గ్రైండ్ చేసి అందులో తేనె కలిపి తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రించబడతాయి




# చంద్రగిరి జల్లికట్టు వేడుకలో స్పెషల్ అట్రాక్షన్‌గా రాక్ స్టార్ మంచు మనోజ్







తిరుపతిలోని చంద్రగిరి నియోజకవర్గంలో జరిగిన జల్లికట్టు వేడుకలకు సినీ నటుడు, టాలీవుడ్ రాక్ స్టార్ మంచు మనోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంచు మనోజ్‌కు టిడిపి, జనసేన, ఎన్టీఆర్ అభిమానులు గ్రాండ్ వెల్‌కమ్ పలికారు. అభిమానులు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి గజమాలతో మంచు మనోజ్‌ను ఆహ్వానించారు. టిడిపి, జనసేన, ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో డప్పులతో, బాణసంచాలతో అంగరంగ వైభవంగా మొదలైన ఈ జల్లికట్టు వేడుకలలో పశువులను అందంగా అలంకరిస్తూ ఊరంతా ఊరేగింపుగా జరుపుకుంటారు. ఈ వేడుకలకు హీరో మంచు మనోజ్ ముఖ్య అతిథిగా హాజరవడంతో.. యూత్ అంతా ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొని, గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవడంపై హీరో మంచు మనోజ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ.. "బ్రిటీష్ కాలం నుండి 'జల్లికట్టు' పండుగ జరుగుతూనే ఉంది. సంస్కృతి, సాంప్రదాయాలకు గుర్తుగా చేసుకునే ఈ జల్లికట్టు వేడుకలను గత 20 సంవత్సరాలుగా ఈ చంద్రగిరి నియోజకవర్గంలో నిర్వహించడం చాలా గొప్ప విషయం. తమిళనాడు 'జల్లికట్టు'తో పోల్చుకుంటే ఇక్కడ అంత సివియర్‌గా ఉండదు. ఇక్కడ అంతా సాఫ్ట్‌గా ఉంటుంది. పశువుల పండగగా చాలా భక్తితో జరుపుకుంటాం. పశువులపై హింసాత్మకంగా ప్రవర్తించకుండా, ముందుగా ఆలోచించుకుని ఇక్కడ ఈ వేడుకను జరుపుతుంటారు. దీనిని ప్రజలంతా ఎంతో ఆనందకరంగా పార్టీలకు, కులాలకు అతీతంగా జరుపుకుంటారు. పోలీస్ వారు లా అండ్ అర్డర్ విషయంలో చాలా కేరింగ్‌గా ఉన్నారు. దీనిలో పాల్గొనే ఉత్సాహవంతులైన యువకులంతా పోలీసు వారికి సహకరిస్తూ, శాంతి భద్రతలను కాపాడుతూ జల్లికట్టులో పాల్గొనవలసిందిగా కోరుకుంటున్నాను." అని అన్నారు. తనకు గ్రాండ్ వెల్‌కమ్ పలికిన టిడిపి, జనసేన, ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు మంచు మనోజ్ ధన్యవాదాలు తెలిపారు.




# బాక్సాఫీస్ రేస్.. టాప్ 4లో తండేల్



సినిమా విడుదలైన తొలిరోజు నుంచే సాలిడ్ రికార్డులు నెలకొల్పుతున్న తండేల్, రెండో వారం కూడా అదే ఊపును కొనసాగిస్తూ టిక్కెట్ కౌంటర్ల దగ్గర అద్భుతమైన వసూళ్లు రాబడుతోంది. ఇప్పటికే 100 కోట్ల క్లబ్ లో చేరినట్లు తెలుస్తోంది. నాగచైతన్య కెరీర్ లోనే ఇప్పటివరకు ఇదే హయ్యెస్ట్ నెంబర్. ఇక కొత్త సినిమాలు పెద్దగా ప్రభావం చూపించలేకపోయినా, పోటీని తట్టుకుని దూసుకుపోతోంది. మాస్ ప్రేక్షకులు ఈ సినిమాను ఏ రేంజ్‌లో ఆదరిస్తున్నారో వసూళ్లు చెబుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా భారీ వసూళ్లు సాధించడం విశేషం. హనుమాన్ తర్వాత టాలీవుడ్ మిడ్ రేంజ్ సినిమాల్లో ఇలా స్టడీగా కలెక్షన్లు కొనసాగించిన సినిమా అరుదుగానే ఉంటుంది. తండేల్ మాత్రం రోజురోజుకూ మరింత స్ట్రాంగ్‌గా బాక్సాఫీస్‌ను దున్నేస్తోంది. ముఖ్యంగా రెండో శనివారం మరింత ఊపందుకుని అన్ని చోట్లా మంచి కలెక్షన్లు రాబట్టింది. ఇప్పటికే 9వ రోజు ఏకంగా 2.04 కోట్ల రేంజ్ షేర్ అందుకుని మరోసారి టాప్ 4 లిస్టులోకి ఎంటర్ అయింది. మొదటి వారంలో ఏదీ ఊహించని రీతిలో దూసుకెళ్లిన తండేల్, రెండో మరింత స్టడీగా రన్ అవుతూ గట్టి హిట్‌గా నిలుస్తోంది. ఈ ఆదివారం మరింత బలంగా ఉండే అవకాశం ఉంది.

# ఎమోషనల్ డైరెక్టర్ తో మాస్ రాజా

టాలీవుడ్‌లో మాస్ హీరో అంటే అందరికీ గుర్తుకు వచ్చేది రవితేజ పేరు. కెరీర్ ప్రారంభంలో సహాయక పాత్రలు, సైడ్ రోల్స్ చేసిన రవితేజ, కష్టపడి టాప్ హీరోగా నిలిచాడు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తూ, నటుడిగా సొంత గుర్తింపు తెచ్చుకున్న ఆయన, ఇప్పటికీ అదే ఎనర్జీతో ముందుకెళ్తూనే ఉన్నారు. కొంతమంది హీరోలకు యాంటీ ఫ్యాన్స్ ఉన్నా, రవితేజకు అలాంటి విభేదాలు తక్కువ. మాస్ మహారాజా సినిమాలంటే థియేటర్లలో ఊర మాస్ ఎంటర్టైన్మెంట్ అనేది ప్రేక్షకుల మైండ్‌సెట్. ఇప్పుడు రవితేజ తన కెరీర్‌లో మరో కీలక దశలో ఉన్నాడు. సినిమాల హిట్టు ప్లాపులతో సంబంధం లేకుండా రవితేజ ఎప్పుడూ సినిమాల మీద ఫోకస్ పెడుతూనే ఉంటాడు. ఇక రీసెంట్ గా కొన్ని వరుస అపజయాలు ఎదురైన విషయం తెలిసిందే. చివరగా ధమాకా సినిమా భారీ విజయాన్ని సాధించింది. ఆ సినిమాతో దాదాపు 100 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి, రవితేజ మళ్లీ తన మాస్ పవర్‌ను ప్రూవ్ చేసుకున్నాడు. కానీ అదే సమయంలో వచ్చిన టైగర్ నాగేశ్వరరావు అనుకున్న రేంజ్‌లో సక్సెస్ కాలేదు. అలాగే హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ కూడా ఆశించిన రీతిలో నిలబడలేదు. అయితే రవితేజ మాత్రం వెనుకడగా వేయకుండా వరుసగా సినిమాలు లైన్‌లో పెడుతున్నాడు. ప్రస్తుతం ఆయన మాస్ జాతర అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇదిలా ఉంటే, ఇప్పుడు రవితేజ రెండు కొత్త ప్రాజెక్ట్‌ను అంగీకరించినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్. ఎటూ తేల్చుకోలేకపోతున్న వెంకీ నేను శైలజా, ఉన్నది ఒకటే జిందగీ, చిత్రలహరి వంటి ఎమోషనల్ డ్రామాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు కిషోర్ తిరుమల ఇటీవల రవితేజకు ఓ కథ చెప్పినట్లు సమాచారం. కథ నచ్చడంతో రవితేజ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు, మ్యాడ్ సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన కళ్యాణ్ శంకర్ కూడా రవితేజకు ఓ స్టోరీ నరేట్ చేశారని, ఆ కథ కూడా హీరోను బాగా ఆకట్టుకుందట. ఆ ఇప్పుడు ఈ రెండు కథల్లో ముందుగా కిషోర్ కథ సెట్స్‌పైకి వెళ్తుందని తెలుస్తోంది. ఎమోషనల్ డ్రామాగా ఉండే ఈ కథ విషయంలో మాస్ రాజా చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక కళ్యాణ్ కథపై మరోసారి చర్చలు జరిపిన తరువాత నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.



# మళ్ళీ 15 ఏళ్లకు తెలుగు దర్శకుడితో సూర్య



తమిళ స్టార్ హీరో సూర్య ఎప్పటినుంచో తెలుగు ప్రేక్షకులకు దగ్గరగా ఉన్న హీరో. ఎలాంటి సినిమా చేసినా కూడా డబ్బింగ్ రూపంలో తెలుగులో మంచి ఆదరణ పొందాయి. ఇక సూర్య చాలా కాలంగా స్ట్రైట్ తెలుగు సినిమా చేయాలని చూస్తున్నాడు. తెలుగు దర్శకులు కూడా అతనితో సినిమా చేయాలని చాలా సార్లు కలిశారు. మధ్యలో బోయపాటి, త్రివిక్రమ్ లాంటి వారితో చర్చలు జరిపినప్పటికి పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇక బాహుబలిలో రాజమౌళి కట్టప్ప కోసం అడగ్గా ఒప్పుకోలేదు. కానీ సూర్య ఇప్పటి వరకు కేవలం ఒక్క స్ట్రైట్ తెలుగు ఫిల్మ్ మాత్రమే చేశాడు. అది రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన రక్త చరిత్ర 2 (2010). దాదాపు 15 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ ఓ డైరెక్ట్ తెలుగు ప్రాజెక్ట్ కోసం సూర్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈసారి సూర్య తెలుగులో సినిమా చేయబోయేది యువ దర్శకుడు వెంకీ అట్లూరితో. వెంకీ ఇటీవల లక్కీ భాస్కర్ వంటి భారీ హిట్ అందుకుని, తన కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాడు. అంతకుముందు ధనుష్‌తో చేసిన సార్ కూడా మంచి విజయాన్ని అందుకుంది. వరుస బ్లాక్‌బస్టర్లతో మంచి ఫామ్‌లో ఉన్న వెంకీ అట్లూరి, ఇప్పుడు సూర్యతో స్ట్రైట్ తెలుగు సినిమా చేయబోతున్నాడు. ఈ సినిమా సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మించనున్నారు. మే నెల నుంచి షూటింగ్ మొదలు పెట్టి వచ్చే ఏడాది సమ్మర్ కు విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇకపోతే, సూర్య ప్రస్తుతం వివిధ ప్రాజెక్టులలో బిజీగా ఉన్నాడు. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో ఓ రెట్రో యాక్షన్ సినిమా చేస్తున్నాడు. అదీ ఈ ఏడాది వేసవిలో విడుదల కానుంది. అలాగే, వెట్రిమారన్ దర్శకత్వంలో వడివాసల్ ప్రాజెక్ట్ కూడా లైన్‌లో ఉంది. వీటికి తోడు, మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ గురించి చర్చలు జరుగుతున్నాయి. 300 ఏళ్ల క్రితం నాటి కథతో ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ ప్రాజెక్ట్ ఫైనల్ అయితే, అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో ఇది తెరకెక్కే అవకాశం ఉంది. సూర్య సినిమాల జోరు చూస్తుంటే, తెలుగులోనూ త్వరలో తన మార్కెట్ మరింత పెంచుకునేలా కనిపిస్తున్నాడు. వెంకీ అట్లూరితో చేసే సినిమా పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్‌గా ఉంటుందని చెబుతున్నారు. అందుకే సూర్య ఈ కాంబినేషన్‌కు ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే, సూర్య మరోవైపు కొత్త కథల్ని వినిపించుకుంటూ మరిన్ని సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వబోతున్నాడని టాక్. తెలుగులో మరో సినిమా చేయాలని చూస్తున్న సూర్య, చందూ మొండేటితో చేసే ప్రాజెక్ట్‌పై త్వరలో క్లారిటీ ఇవ్వొచ్చని ఇండస్ట్రీ వర్గాల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**